ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 09, ఫిబ్రవరి 2024 16 పేజీలు



## యాస్పిరేషనల్ బ్లాక్‌లో మంజూరైన పనులను సత్వరమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

16వ పేజీలో...

# తెరపైకి రామాలయం పాలక మండలి!

ఎంపి ఎన్నికల తరువాత ఛాన్స్

12 ఏండ్లుగా కొలువుధీరని పాలక మండలి

ఆలయ అభివృద్ధికి విఘాతం

భద్రాద్రి రామాలయంపై కాంగ్రెస్ సర్కారు దృష్టి ?

చిన్న ఆలయాలకు నోటిఫికేషన్ విడుదల

**భద్రాచలం, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటుకు నోచుకోని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పాలకమండలి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తప్పక ఏర్పాటు జరిగి తీరుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 2012 వరకు దేవస్థానం పాలకమండలి కొనసాగింది. అనంతరం పాలకమండలి గడువు పూర్తి కావడం రెండు సార్లు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి భద్రాచలం రామాలయం పాలకమండలి ఏర్పాటుకు నోచుకోలేదు. దీంతో ఆశావాహులు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా ఉన్న భద్రాచలం రామాలయ ఆలనా పాలనా చూసేందుకు పాలక మండలి లేకపోవడంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలే వచ్చాయి. రెండు సార్లు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలక మండలికు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల అయ్యినప్పటికి అది అమలుకు నోచుకోలేదు. పాలక మండలిలో చోటు కోసం పెద్ద ఎత్తున పోటీ ఉండడమే పాలక మండలి కొలువు దీరకపోవడానికి ప్రధాన కారణమన్న చర్చ ఆనాడు జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో భద్రాచలం రామాలయ పాలక మండలి ఏర్పడుతుందని చర్చ ప్రారంభమైంది. ఎంపీ ఎన్నికల తరువాత పాలకమండలి కొలువు దీరనున్న సంకేతాలు వెలువడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలోనే రామాలయం పాలక మండలి చైర్మన్‌గా చివరి సారిగా కురిచేటి పాండురంగారావు పనిచేయడం జరిగింది.



2 లో..




2 లో..

# కొవ్వూరు - భద్రాచలం రైల్వే పనులు.. ప్రారంభం

పచ్చ జెండా ఊపిన దక్షిణమధ్య రైల్వే

ఈ ఏడాది ఏప్రిల్ 1 న ముహూర్తం

మార్చి 2030 కి పూర్తిచేయాలని లక్ష్యం

తుది దశకు చేరుకున్న భూసేకరణ

గ్రీన్‌ఫీల్డ్ హైవే వెంబడి ఎలైన్‌మెంట్

టి.నర్సాపురం వద్ద నేవీ లోడింగ్ పాయింట్

అశ్వారావుపేటకు ఇక్కడా అన్యాయమే

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** ఆరవై ఏళ్ల ఆకాంక్ష నెరవేరబోతున్నది. కొవ్వూరు-భద్రాచలం రోడ్ రైల్వే లైన్ పనులకు దక్షిణమధ్య రైల్వే పచ్చ జెండా ఊపేసింది. 01.04.2024 తేదీన సత్తుపల్లి వైపునుంచి భూమిపూజ చేసేందుకు ఎస్‌సిఆర్ జనరల్‌మేనేజర్ ఆరుణ్‌కుమార్‌జైన్ నేతృత్వంలో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయని ఆ కార్యాలయంలోని ఓ కీలక అధికారి ప్రభాతవార్తకు ఫోన్‌లో చెప్పారు. 31.03.2030 కల్లా ఈ 151 కిలోమీటర్ల ట్రాక్‌ని పూర్తిచేసి ప్రజలకు అందించాలనే లక్ష్యం పెట్టుకున్నారు. ఇందుకుగాను రూ.2154 కోట్లు ఖర్చవుతుంది. రైల్వే మంత్రిత్వశాఖ నుంచి ఈమేరకు అవసరమైన అన్ని మంజూరీలు వచ్చాయి.హైద్రాబాద్-రాజమండ్రిల మధ్యన ప్రయాణిం చేవారికి ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తే 75కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. అంతే కాకుండా తెలంగాణా భూభాగంలో ఉత్పత్తి కాబడుతున్న లక్షల టన్నుల బొగ్గు విక్రయాలు-రవాణా తేలికవుతుంది. పశ్చిమబెంగాల్, బీహార్, ఒరిస్సా, జార్ఖండ్, అస్సాం వంటి ఈశాన్య రాష్ట్రాలకు, ఆ ప్రాంతాల్లోని ప్రఖ్యాత స్టీల్‌ప్లాంట్లకు కోల్ ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు చాలావరకూ తగ్గుతాయి. రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావులు పలుమార్లు ఈ ప్రాజెక్ట్‌మీద కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చారు. దరిమిలా బండి కదిలింది. దశాబ్దాల కల సాకారమవబోతున్నది.

## గ్యాస్ సిలిండర్ పథకానికి లబ్దిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలి

టెలీ కాన్ఫరెన్స్‌లో అధికారులకు ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాలు

9వ పేజీలో...

## దంతెవాడ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు

-జేగురుగొండ ఏరియా కమిటీ సభ్యుడు మృతి

-ఇతనిపై రూ.8లక్షల రివార్డు

16లో...

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ జిల్లా గొండుపల్లి పర్లగట్ట బాదేపల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన భద్రత బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు నేత చంద్రన్న అలియాస్ సత్యం మృతిచెందాడు.

## పారిశుద్ధ్య పనుల్లో పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

16వ పేజీలో...

# కొవ్వూరు-భద్రాచలం రైల్వే పనులు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

### 1960 లోనే తొలి సర్వే

భద్రాచలంరోడ్-కొవ్వూరు రైల్వే లైన్‌కోసం 1960 సంవత్సరంలో తొలిసర్వే జరిగింది. అప్పటి అవసరాల రీత్యా ఈమధ్యలో ఉన్న గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసమని అనేక ప్రతిపాదనలు చేశారు. కొత్తగూడెం (భద్రాచలంరోడ్) స్టేషన్ నుంచిసత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, తాడువాయిరోడ్, జంగారెడ్డిగూడెం మండలాల్లోని ఏజన్సీ గ్రామాలతో పాటు, ఆ తరువాత రాజవరం,పొంగుటూరు మీదుగా కొవ్వూరుకి ఈ లైన్ అందించాలని నాటి సర్వే రూపొందింది. విశాఖ నార్త్ఈస్ట్రన్‌రైల్వేస్‌కి చెందిన కొందరు సీనియర్ సిగ్నలింగ్ ఇంజనీర్ల సహకారంతో పదేళ్ళ క్రితం ప్రభాతవార్త ఆ సర్వే వివరాలను సమగ్రంగా అందించిన విషయం చాలామంది పాఠకులకు గుర్తుండే ఉంటుంది. ఐతే అవేవీ మంజూరికి నోచుకోకపోగా.,తర్వాతి కాలంలో ఇప్పటిదాకా గమనిస్తే ఆరేడురీసర్వేలు జరిగాయి. ఎన్నో ఎలైన్‌మెంట్లను మారుస్తూ వస్తున్నారు. ప్రతీ కేంద్ర బడ్జెట్ సమయంలో ఇంకేముంది ఈ రైల్వేలైన్‌కి మోక్షం అంటూ వార్తలు. గడచిన నాల్గు దశాబ్దాలుగా ప్రజలంతా ఈ పర్యవసానాలను గమనిస్తూ.,అది జరిగేదిలేదు పెట్టేదిలేదు.,అంటూ దీన్ని పట్టించుకోవడం మానేశారు. ఐతే 2004 తరువాత సత్తుపల్లి ప్రాంతంలో బొగ్గుతవ్వకాలు మొదలవడం, రైల్వే లైన్ అనివార్యం కావడంతో.,కొత్తగూడెం-సత్తుపల్లి మధ్యన ఇది సాకారమైంది. కాస్ట్‌టుకాస్ట్ షేరింగ్ పద్ధతిలో సింగరేణి యాజమాన్యం రూ.706 కోట్ల ఖర్చు భరించగా, సౌత్‌సెంట్రల్ రైల్వే వారు కేవలం రూ.85కోట్లు మాత్రమే వెచ్చించారు. పనులన్నీ పూర్తయి సత్తుపల్లికి రైళ్ళరాకపోకలు మొదలైపోయాయి కదా. ఇక్కడిదాకా వచ్చింది కాబట్టి ఇక కొనసాగాల్సింది సత్తుపల్లి-కొవ్వూరు సెక్షన్‌లోనే కాబట్టి, ప్రతిపాదనలు వేగం పుంజుకున్నాయి. రవాణా అవసరాలు కూడా పెరిగాయి. చివరికి ఈ ఎలైన్‌మెంట్ ఎలా ఖరారు చేశారంటే.,ఏదైతే ఇప్పుడు ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు జరుగుతున్నాయో.,ఈ కొత్త రైల్వే ట్రాక్ కూడా దానివెంబడే అనుసరిస్తుంది. టినర్సాపురం,పుట్టగట్లగూడెం,ల మీదుగానే ట్రాక్ పడుతుంది. దీనివల్ల చాలావరకూ ఖర్చు తగ్గుతుందని రైల్వే వర్గాలు వ్యాఖ్యానించాయి. అంటే గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి ఓ మార్గం ఏర్పడింది కాబట్టి, కొత్తగా లైన్ సర్వే, పెద్దచిన్న వాగులు, గుట్టలు ఇలాంటి వాటిని మళ్ళీ వెదుక్కునే పనితప్పిందన్నమాట. కొద్దిరోజులుగా నత్తువల్లి-దమ్మపేట-అశ్వారావుపేట అటవీప్రాంతాలమీద హెలికాప్టర్ తిరుగుతున్న విషయం అందిరికీ తెలిసిందే. అది దీనికోసమే. జీలుగుమిల్లి మండలంలో నేవీ వారి ఆర్డినెన్స్‌ఫ్యాక్టరీ అవసరాలకు కూడా ఈలైన్‌ని వాడుకుంటారని విశ్వసనీయ సమాచారం. అంటే టి.నర్సాపురం వద్ద లోడింగ్ పాయింట్ ఒకటి ఏర్పాటుచేసే ప్రతిపాదన సెంట్రల్ రైల్వే వద్ద ఉన్నది. జీలుగుమిల్లి- మక్కినవారిగూడెం-టి.నర్సాపురం గ్రామాల మధ్యన ఇప్పుడున్న సింగిల్‌రోడ్‌ని బాగా విస్తరించి, నేవీ మెటీరియల్‌ని ఆ నర్సాపురం లోడింగ్ పాయింట్‌కి చేర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇదే పూర్తయితే జీలుగుమిల్లి చుట్టుపక్కల అభివృద్ధి దేదీప్యమానంగా వెలిగిపోతుంది.

### అశ్వారావుపేటకు ఇక్కడా అన్యాయమే:

ముంబాయి-కోల్‌కత్తా జాతీయ రహదారికి సెంటర్‌పాయింట్‌గా వర్ధిల్లిన అశ్వారావుపేటకు రైల్వే కూడా అన్యాయం చేసింది. గ్రీన్‌పీల్డ్ హైవే పోయిందనుకుంటే, ఇప్పుడు ఇది. ఈపర్యవసానాలు స్థానికులను బాధపెడుతున్నాయి. అయినా చేయగలిగేది ఏదీ లేదు. జీలుగుమిల్లి మండల ఏజన్సీలో అత్యంత ప్రతిష్ఠాత్మక నేవీ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వచ్చింది కాబట్టి, కనీసం రైల్వే లైన్ అయినా దక్కుతుందని కొన్నాళ్ళుగా ఇక్కడివారు ఆశపెట్టుకున్నారు. ఇప్పుడు అది ఆవిరైపోయింది. సత్తుపల్లి-కొవ్వూరు మధ్యన ప్రగతిలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్‌హైవే తో పాటే రైల్వేట్రాక్ కూడా తరలిపోతున్నది.

# తెరపైకి "రామాలయం" పాలక మండలి ..!

(మొదటి పేజీ తరువాయి..)

### -ఆలయ అభివృద్ధికి విఘాతం

పదేండ్లకు పైగా భద్రాచలం రామాలయానికి పాలకమండలి ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ అధికారుల పాలననే కొనసాగుతుంది. అధికారులు కూడా అల వచ్చి అలా వెళ్ళిపోతున్నారా తప్ప ఆలయ అభివృద్ధికి పెద్దగా ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అదే పాలకమండలి ఉన్నట్లయితే ఆలయ అబివృద్ధిపై దృష్టి సారించే అవకాశం ఉంటుందని పలువురు భావిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుందరి భద్రాద్రికి రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్లు నాటి సీఎం కేసిఆర్ ప్రకటించినప్పటికి అది కాగితాలకే పరిమితం అయ్యింది. ఆనాడు ఆర్కిటెక్ ఆనంద్‌సాయితో ఆలయ అభివృద్ధి నమూనాలను కూడా చేపించారు. త్రిదండి చిన్నజీయర్ స్వామి ఇందుకు సంబంధించి పలుమార్లు పరిశీలన చేయడం కూడా జరిగింది. గతంలో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు సైతం ఇందుకు సంబంధించి కొంత వరకు ప్రయత్నాలు చేశారు. కానీ సుందర భద్రాద్రి ప్రగతి అంశం అటకెక్కింది. స్థల సమస్యనే ప్రధాన కారణమంటూ ఆనాడు చేతులెత్తేశారు. అదే పాలక మండలి ఉన్నట్లయితే సుందర భద్రాద్రి ప్రగతికి కొంత ముందడుగు పడేదని స్థానికులు విశ్వసిస్తున్నారు. భద్రాచలం రామాలయానికి అనుబంధ క్షేత్రంగా ఉన్న పర్ణశాల అభివృద్ధి కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఇక్కడ రామాయణ థీం పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికి అది కూడా అమలుకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో ఆలయ అభివృద్ధి విషయం మరొక్కసారి ప్రశ్నార్ధకంగా మారింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆలయ అభివృద్ధికి అడుగులు పడతాయని పలువురు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి ఆలయ ప్రతిష్టను కొనియాడడం జరిగింది. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టడం ఖాయమన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతుంది. ఏప్రిల్ 17న శ్రీసీతారాముల కళ్యాణం, ఏప్రిల్ 18న శ్రీరామ పట్టాభిషేకం జరగనుంది. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతారని భావిస్తున్నారు. ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉంటే పరిస్థితి ఎలా ఉంటుందో అన్న అనుమానాలు సైతం లేకపోలేదు.

### -చిన్న ఆలయాలకు నోటిఫికేషన్ విడుదల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 6బి, 6సీ ఆలయాలకు సంబంధించిన పాలకమండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో పలు జిల్లాల్లో తక్కువ ఆదాయం టెంపుల్స్‌కు త్వరలోనే పాలక మండలిలో ఏర్పాటు కానున్నాయి. రాష్ట్రంలో పెద్ద ఆలయాలుగా ఉన్న భద్రాచలం రామాలయం, వేములవాడ, కొమరవెళ్ళి, బాసర, కొండగట్టు తదితర ఆలయాలు 6ఏలో ఉండడంతో వీటికి కూడా త్వరలో నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. యాదాద్రిలో మాత్రం స్పెసిఫైడ్ అథారిటీ కమిటీని గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భద్రాచలం రామాలయం పాలక మండలి ఏర్పాటు జరుగుతుందని వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో ఇప్పటి నుండే ఆశావాహులు పాలకమండలిలో చోటు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. చైర్మన్, సభ్యుల పదవులు కోసం తమ తమ నేతలను కలిసి విన్నవించుకునే పనిలో కొందరు ఉన్నట్లు వినికిడి. పెద్ద ఎత్తునే పోటీ నెలకొనే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఘనంగా కొత్తగూడెం రీజియన్ జనరల్‌బాడీ సమావేశం

**- ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:**

త్వరలోనే అందరికీ ఆమోద యోగ్యంగా పూర్తిస్థాయి కమిటీల నియామకం జరుగుతుందని, కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా పనిచేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జనక్‌ప్రసాద్ అన్నారు. గురువారం కొత్తగూడెంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో రీజియన్ మాజీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ అధ్యక్షతన జరిగిన రీజినల్ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ... పదేళ్లుగ కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా యూనియన్ జెండా మోసి సింగరేణి వ్యాప్తంగా దాదాపు 14 వేల ఓట్లు వేపించి 6 ఏరియాల్లో గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకులకు ఈ నాలుగు ఏరియాల గెలుపులో ముఖ్య భూమిక పోషించి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు కోసం అటు రాష్ట్ర ప్రభుత్వంపై ఇటు యాజమాన్యంతో పోరాడాలంటే యూనియన్‌లో అందరం ఐకమత్యంతో ఉండటం ఎంతో అవసరమని, నిన్న హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఐఎన్‌టీయూసీ విజ్ఞప్తి మేరకు 35 - 40 వయోపరిమితి పెంపు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంపై ఒక ప్రకటన చేశారు. కొత్తగా నియమించిన కమిటీలు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డిల ఆదేశాల మేరకు ఏర్పాటు చేశామని, అందరికీ సముచిత స్థానం ఉంటుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, శంకర్ నాయక్, వికాస్ కుమార్ యాదవ్, ఆల్బర్ట్, నూతన వైస్ ప్రెసిడెంట్‌లు ఎండీ రజాక్, పితాంబరం, వెంకటేశం, కృష్ణం రాజు, నామ శ్రీనివాసరెడ్డి, బట్టి వెంకటేశ్వరరావు, రామారావు, సోమరాజు, గోచికొండ సత్యనారాయణ, జాన్ అభిషేక్, మెహబూబ్ పాల్గొన్నారు.

# పాల్వంచలో గంజాయి పట్టివేత

**పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:**

అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పాల్వంచ టౌన్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. మహారాష్ట్రకు చెందిన షేక్ రిజ్వాన్ అహ్మద్ సీలేరు నుంచి గంజాయిని తరలించడానికి నిర్ణయించుకొని తన వదనద ఉన్న బ్యాగులో పది కేజీల గంజాయి ప్యాకెట్లను నింపుకొని హైదరాబాద్ వెళ్లే బస్సు ఎక్కాడు. బస్సు పాల్వంచ చేరుకునే క్రమంలో జీసీసీ గోడౌన్ దగ్గర వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు పత్రీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. బస్సులో నుంచి ఇదంతా గమనిస్తున్న అహ్మద్ బస్సును కూడా తనిఖీ చేస్తారని తాను పట్టుబడటం తప్పదని గ్రహించాడు. బ్యాగుతో సహా బస్సులో నుంచి దూకి పారిపోవడానికి ప్రయత్నించాడు. గమనించిన పోలీసులు అతనిని వెంబడించి పట్టుకున్నారు. అతని వదనద నుంచి బ్యాగును స్వాధీనం చేసుకొని పరిశీలించగా అందులో 10 కేజీల గంజాయి ప్యాకెట్లు లభించాయి. నింధితుడిని అందుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.2 లక్షల 60 వేలు ఉంటుందని అంచనా. ఈ దాడుల్లో పాల్వంచ టౌన్ ఎస్సై బాణాల రాము, అడిషనల్ ఎస్సై రాఘవయ్య పాల్గొన్నారు.

# కిన్నెరసాని కాలువలో పడి బాలుడు మృతి

**పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:**

ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కిన్నెరసాని కాలువలో జారిపడి మూడు సంవత్సరాల బాలుడు మృతి చెందిన సంఘటన పాల్వంచలో చోటు చేసుకుంది. కోదాడ టీచర్స్ కాలనీకి చెందిన జర్పుల మంజుల తన ఇద్దరు పిల్లలతో కలిసి గాజులగూడెంలోని తన పుట్టింటికి మూడు రోజుల క్రితం వచ్చింది. గురువారం ఉదయం తన ఇంట్లో పని చేస్తుండగా పిల్లలు ఆడుకోవడానికి ఇంటి పక్కనే ఉన్న కిన్నెరసాని కాలువ గట్టుకు వెళ్లారు. ఈ క్రమంలోనే మంజుల చిన్న కుమారుడు కుశాల్ (3) ప్రమాదశాత్తు కాలుజారి కాలువలో పడ్డాడు. అతనితో పాటు ఆడుకోవడానికి వచ్చిన చిన్నారి రిత్విక అరవడంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. అదే సమయంలో పక్కనే ఉన్న గుగులోత్ రవి కాలువలోకి దిగి కుశాల్‌ను ఒడ్డుకు చేర్చాడు. కానీ అప్పటికే నీట మునిగి ఊపిరాడక కుషాల్ మృతి చెందాడు. మృతుడి తల్లి జర్పుల మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ అదనపు ఎస్సై రాఘవయ్య తెలిపారు.


# పార్లమెంటులో చారిత్రక ఘటనల్లో భాగస్వామ్యం కావడం నా అదృష్టం

**-మరో అవకాశం ఇస్తే మళ్ళీ.. మీ ముందుకు..**

**-రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు వీడ్కోలు ఉపన్యాసం**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

రాజ్యసభ సభ్యుడిగా తన పదవీ కాలంలో.. చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పలు ఘటనల్లో భాగస్వామ్యం కావడం తన అదృష్టమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇలాంటి అదృష్టం కల్పించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆజన్మాంతం రుణపడి ఉంటానని చెప్పారు. గురువారం రాజ్యసభలో పదవీకాలం పూర్తయ్యే సభ్యులకు సభ వీడ్కోలు పలికింది. రిటైరయ్యే సభ్యులందరికీ.. చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ



వద్దిరాజు రవిచంద్రు ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. తమ పార్టీ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ తన ఉపన్యాసాన్ని మొదలు పెట్టిన రవిచంద్ర.. పదవీకాలంలో సహకరించిన అప్పటి, ప్రస్తుత రాజ్యసభ చైర్మన్‌లు వెంకయ్య నాయుడు, జగదీప్ ధన్ ఖడ్, పార్లమెంటరీ పార్టీ నేత కే.కేశవరావు, పెట్రోలియం సహజ వాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రమేష్ బిధూరి తదితరులకు రవిచంద్ర కృతజ్ఞతలు చెప్పారు. సభలో ఆయన మాట్లాడుతూ.. ఇరవై నెలల తన పదవీకాలంలో అటు పాత పార్లమెంట్, ఇతు కొత్త పార్లమెంట్ భవనాల్లో సమయంలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు రావడం, అందులో ఓటు వేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఇక్కడే ఇదే సభలో మా పార్టీ తరపున మాట్లాడే అవకాశం రావడం చారిత్రక సంఘటనగా భావిస్తున్న ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సమ్మక్క-సారలమ్మ గిరిజన యూనివర్సిటీ నా హయాంలో మంజూరు కావడం మరిచిపోలేని నేపథ్యం.. అదే చట్టంలో పేర్కొన్న విధంగా.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలోని ఏదైనా ఒక సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం హామీల అమలుపై దృష్టి సారించాలని, బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు పర్చాలని, ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. కేంద్రం నుంచి నిధుల మంజూరులో రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తూ, చివరలో అధినేత కేసీఆర్ మళ్ళీ తనను ఆశీర్వదిస్తే, ఇదే సభలో తిరిగి అడుగిడుతానని ఆశాభావం వ్యక్తం చేస్తూ వద్దిరాజు రవిచంద్ర తన ఉపన్యాసాన్ని ముగించారు.

# గణేష్ వైన్స్ సీజ్-మైనర్లకు మద్యం విక్రయిస్తుండగా దాడులు

**-కేసు నమోదు..మద్యం దుఖానం సీజ్**

**-బైండోవర్ కేసు అతిక్రమించినందుకు మహిళకు 6నెలల జైలుశిక్ష**



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల గణేష్ వైన్స్‌లో మైనర్లకు మద్యం విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులు సమయంలో మైనర్లకు మద్యం విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అవ్వడంతో ఎక్సైజ్ అధికారులు వెంటనే కేసు నమోదు చేసి మద్యం దుఖాణాన్ని సీజ్ చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ సీఐ బి.రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ నిబంధనల మేరకు మద్యం దుఖాణాల్లో 21 సంవత్సరాలలోపు మైనర్లకు మద్యం విక్రయించరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ గణేష్ వైన్స్ నిర్వాహకులు ఆ నిబంధనలను తుంగలో తొక్కి మైనర్లకు మద్యం విక్రయిస్తున్నారని అన్నారు. ఈ మేరకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆకస్మికంగా మద్యం దుఖానంపై దాడులు నిర్వహించామని తమ దాడుల్లో మైనర్లకు మద్యం విక్రయిస్తున్నట్లు నిర్ధారణైందని అన్నారు. ఉన్నతాధికారులకు సైతం నివేదిక అందచేశామని పేర్కొన్నారు.

**బైండోవర్ కేసు అతిక్రమించినందుకు 6నెలల జైలుశిక్ష**

ఇల్లెందు మండల మిట్టపల్లి గ్రామానికి చెందిన బాణోతు మంగి భర్త జామ్లా(లేటు) బైండోవర్‌ను అతిక్రమించి నాటుసారా కాయడంతోపాటు విక్రయాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఎక్సైజ్ ఎస్సైగోవర్ధన్ కేసు నమోదు చేసి ఇల్లెందు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఐన తహసిల్దార్ రవికుమార్ ఎదుట హాజరు పరిచారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఐన తహసిల్దార్ రవికుమార్ రూ.1లక్ష జరిమానా విధిస్తూ నోటీసులు జారీ చేశారు. రూ.1లక్ష జరిమానా చెల్లించకపోవడంతో ఆమెకు 6నెలల జైలుశిక్షను విధించారు. దీంతో మహిళను ఖమ్మం జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ బైండోవర్ కేసులకు అతిక్రమిస్తే శిక్షలు తప్పవని అన్నారు. నాటు సారా తయారీ, రవాణా చేయడం చట్టరీత్యా నేరమన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు

- జిల్లా వ్యాప్తంగా ఏక కాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు
- రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగానే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**






*కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:*

మద్యం సవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా ఏక కాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగానే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన రహదారులపై పోలీస్ అధికారులు ఏక కాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. బుధవారం అర్ధరాత్రి 2 గంటల పాటు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో భాగంగానే ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా భారీ వాహనాలను రాత్రి వేళల్లో మద్యం సేవించి అతి వేగంగా నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి జైలుశిక్ష తప్పదని అన్నారు. ఇక నుంచి ప్రతీ రోజు జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## ఖమ్మం నేత్రాలయంకు నేత్రదానం




*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట పవన్ కళ్యాణ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రాలయంకు గురువారం నేత్రదానం చేయడం జరిగింది. మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామానికి చెందిన బసవరాజుల భూషణం వయోభారంతో మరణించగా కుమారుడైన సత్యనారాయణ, కుటుంబ సభ్యులు కలిసి నేత్రాలను దానం చేయడానికి సంకల్పించారు. ఈక్రమంలో పవన్ కళ్యాణ్ సేవా సమితి అధ్యక్షుడు డేగల రామచంద్రరావును సంప్రదించగా ఖమ్మం నుండి వచ్చిన వైద్యులు భూషణం నుండి నేత్రాలను సేకరించి నేత్ర నిధికి తరలించారు. మరొకరికి చూపునివ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చిన కుటుంబానికి ఈ సందర్భంగా పలువురు ధన్యవాదాలు తెలిపారు.

## జనగామ సీఐగా రఘుపతిరెడ్డి

*జనగామ టౌన్, ఫిబ్రవరి8 ప్రభాతవార్త :*

జనగామ నూతన సీఐగా ఎల్.రఘుపతిరెడ్డి గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు. జనగామలో సీఐగా విధులు నిర్వర్తించే ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ జనగామ రూరల్ సీఐగా రఘునాథపల్లికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో జనగామ సీఐగా రఘుపతిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్ఐలు అరుణ్, తిరుపతి, సృజన్, శ్వేత ఏఎస్ఐ, ఇతర పోలీసు సిబ్బంది సీఐని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం సీఐ రఘుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు శాంతిభద్రత పరిరక్షణకు సహకరించాలని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనకార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.

## జామాయిల్ తోట దగ్ధం



*కల్లూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణ పరిధిలోని ఎల్లంకి ఎస్టేట్‌కు ఆనుకుని ఏడు ఎకరాల జామాయిల్ తోటలో గురువారం ఉదయం మంటలు చెలరేగాయి. వివరాలిలా ఉన్నాయి.. తోట యజమానులు మద్దినేని రాధాకృష్ణ, శ్రీనివాసు లు, బొడ్డు వీరయ్య, నరసింహ మాట్లాడుతూ 7 ఎకరాల జామాయిల్ తోటలో గుర్తు తెలియని వ్యక్తులు చేసిన పనయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు తెలిపిన సమాచారంతో సత్తుపల్లి ఫైర్ సెక్షన్ ఆఫీసర్ చంద్రశేఖర్ సిబ్బంది హుటాహుటీనన సంఘటనా స్థలానికి చేరు కుని మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటనలో ఫైర్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, డిఓపి వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ వి. రాజేంద్ర, నరేషన, నాగ రవి పాల్గొన్నారు.

## లక్ష్మా తండాలో చోరీ

*కల్లూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లక్ష్మా తండా గ్రామంలో భాస్కరరావు ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. ఈ చోరీలో 28 గ్రాముల బంగారం, రూ.25 వేల నగదు చోరికి గురైనట్లు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై షాకీర్ తెలిపారు.

## వ్యబిచార గృహంపై పోలీస్‌ల దాడి

*కల్లూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

కీలక సమాచారం మేరకు కల్లూరు పట్టణంలోని ఓ గృహంపై కల్లూరు ఎస్ఐ షాకీర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో ఒక ఆర్గనైజర్, ఇద్దరు విటులను అరెస్టు చేసి, ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్లు, రూ. 8,290/-ల నగదు స్వాధీనం చేసినట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## అగ్ని ప్రమాదంలో వరిగడ్డి దగ్ధం

*కారేపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :*




సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన గుర్రం సత్యంకు చెందిన వరిగడ్డి వాము అగ్ని ప్రమాదానికి గురి కావడంతో రూ. లక్ష 25వేలకు పైగా నష్టం వాటిల్లింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి…. మాదారం గ్రామంలో నివసిస్తున్న గుర్రం సత్యం తన ఇంటి ఆవరణలో 10ఎకరాలకు చెందిన వరిగ్డి వాము బుధవారం రాత్రి సమయంలో అగ్ని ప్రమాదానికి గురైంది. దీంతో ఒకసారి మంటలు రావడంతో ఇరుగు పోరుగు వ్యక్తులు అప్రమత్తమై మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన వీలు కాలేదు. సకాలంలో గ్రామస్తులు స్పందించడంతో ప్రక్కనే ఉన్న పలు వరిగడ్డి వాములకు అగ్ని ప్రమాదం జరగకుండా నివారించగలిగారు. దీంతో గ్రామంలో గల పలు వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా జరిగిన మంటలు ఆర్పలేదు. సమాచారం తెలుసుకున్న అగ్ని మాపక సిబ్బంది రాత్రి సమయంలో సంఘటన స్థలానికి చేరుకొని గురువారం మధ్యాహ్నం 12గంటల వరకు మంటలను ఆర్పి వేశారు. సంబంధిత రైతు సత్యం మాట్లాడుతూ…. తాను సాగు చేసిన 10 ఎకరాల పొలంలో వరిగడ్డి వాము వేశామన్నారు. ప్రమాదం ఏలా జరిగిందో…? అర్థం కావటం లేదని తెలిపారు.

## దశన కార్యక్రమంలో పాల్గొన్న బాణాలా



*వైరా, ఫిబ్రవరి08,ప్రభాతవార్త:*

హైదరాబాద్‌లో ఖమ్మం ఎంపి లోక్‌సభ పక్షనేత నామా నాగేశ్వరరావు మామ తొట్టెంపూడి సుబ్బారావు దశదినకర్మకు ఖమ్మం ఎంపి లోక్‌సభ పక్షనేత నామా నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు హాజరై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నివాళులు అర్పించిన వారిలో టెలికం అడ్వైజరీ మెంబర్ చిత్తారి సింహాద్రి యాదవ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి సభ్యులు చీకటి రాంబాబు, కెపి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ వైరా కంటి హాస్పిటల్ నందు ఉచిత కంటి ఆపరేషన్లు



*వైరా, ఫిబ్రవరి08,ప్రభాతవార్త:*

లయన్స్ వైరా కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాలు నిర్వహించిన చోట ఆపరేషన్లు అవసరమని గుర్తించిన వి.ఎం.బంజర, నేరడ గ్రామాలకు చెందిన 10 మంది వృద్ధులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేశామని లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్, గాట్ అంబాసిడర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, వుండ్రు వరలక్ష్మి, కొరకొప్పుల దివ్య, లగడపాటి లక్ష్మీరాజ్యం, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, రామకృష్ణ, కె.గోపి,జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.




## యువతి అదృశ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీకు చెందిన తోట నాగమణి అక్టోబర్ 29,2023న ఇంట్లో నుండి వెళ్ళిందని, ఎక్కడికి వెళ్ళిందో ఆచూకి తెలియడం లేదని యువతి భర్త దుర్గప్రసాద్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. యువతికి 25 సంవత్సరాల వయస్సు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో ఎస్సై విజయలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. యువతి ఆచూకి తెలిసిన వారు 8712682160 నెంబర్‌ను సంప్రదించి తెలియజేయాలని కోరారు.

## లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థలలో కేఎల్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ప్రతిష్టాత్మకమైన కే.ఎల్ యూనివర్సిటీలో సీట్లు పొందేందుకు గాను భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో గురువారం ప్రవేశ పరీక్షలను నిర్వహించారు. లిటిల్ ఫ్లవర్స్ కళాశాల ఆవరణలో జరిగిన ఈ ప్రవేశ పరీక్ష పత్రాలను విద్యాసంస్థల డైరెక్టర్‌లు మాగంటి ప్రసాద్‌బాబు, రమేష్ బాబులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. విజయ వాడ, హైద్రాబాద్ వంటి మహా నగరాల్లో కే.ఎల్.యూనివర్సిటీలో 2024 ఇంజనీరింగ్ మెడికల్ సీట్లు పొందేందుకు ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో ప్రవేశ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇంజనీరింగ్ మెడికల్‌లో రాణించాలంటే ఇంటర్ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలను సాధించాలని, అటువంటి ఫలితాలు అందించేందుకు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలను కే.ఎల్ యూనివర్సిటీ ఎంపిక చేసుకోవడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ప్రఖ్యాతిగాంచిన కే.ఎల్.యూనివర్సిటీలో అత్యధిక మంది విద్యార్థులు సీట్లు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్‌తో పాటు విద్యాసంస్థల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నగేష్‌కుమార్ ఉదారత

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని జయభారతి ఆసుపత్రిలో రెడ్డిపాలెం గ్రామానికి చెందిన భద్రమ్మ అనే మహిళకు కాలు ఆపరేషన్ నిమిత్తం చికిత్స పొందుతున్నారు. ఆపరేషన్‌కు సరిపడినంత రక్తం లేకపోవడంతో వైద్యులు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని కుటుంబసభ్యులకు పేర్కొనడంతో మదర్‌థెరిస్సా ట్రస్ట్‌ను ఆశ్రయించారు. వెంటనే ట్రస్ట్ సభ్యుడు నగేష్‌కుమార్ ద్వారా ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి ఆదుకున్నారు. ఈ సందర్భంగా దాతకు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ నిర్వహకుడు కొప్పుల మురళి, ఆసుపత్రి వైద్యులు దాతను అభినందించారు. దాత అయిన నగేష్‌కుమార్ తాను రక్తం దానం చేయడం ఇది 24వ సారి అని వెల్లడించారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా క్రాంతికుమార్

చర్ల, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా చర్లకు చెందిన బిట్రగుంట క్రాంతికుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు కొత్తగూడెం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కే.వీ.రంగాకిరణ్ నుండి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమితులైనందుకు సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా గతంలో జిల్లా ఉపాధ్యక్షులుగా, భద్రాచలం నియోజకవర్గం జాయింట్ కన్వీనర్‌గా పనిచేశానని, నాపై నమ్మకం ఉంచి నన్ను ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, పెద్ద సంఖ్యలో బీసీలు పార్టీ వైపు ఆకర్షితులయ్యే విధంగా పనిచేస్తానని, పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేసి రాబోయే ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించుకునేందుకు కృషి చేస్తానని అన్నారు.

## బాల్క సుమన్ మతిస్థిమితం లేక మాట్లాడుతున్నాడు

చర్ల, ప్రభాతవార్త :



సీఎం రేవంత్‌రెడ్డిపై చెన్నూరు మాజీ శాసనసభ్యుడు బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు తోటమళ్ళ వరప్రసాద్ గురువారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదని, బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని, రేవంత్‌రెడ్డిపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని ముఖ్యమంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే భారత్‌బంద్‌ను విజయవంతం చేయండి

చర్ల, ప్రభాతవార్త :

కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకుడు ముసలి సతీష్ అన్నారు. అనంతపురం సతీష్ మాట్లాడుతూ .. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయ్యిందని, అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను మోడీ పరిష్కరించలేదని, కార్పొరేట్ మతతత్వ విధానాలను అనుసరిస్తూ సామ్రాజ్యవాదం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుగుణంగా వ్యవహరించిందని, రైతులు పండించిన పంటలకు ఎమ్మెస్పీ ఇస్తామని హామీని తుంగలో తొక్కిందని, నిరుద్యోగం ధరల పెరుగుదల ఆకలి మొదలైన కీలక అంశాలను పరిష్కరించకుండా దీని నుంచి తప్పించడానికి ప్రజలను పక్క దారి పట్టించే వైఖరిని చేపట్టిందని, ఇందులో భాగంగానే రామమందిరం, 2024 పార్లమెంట్ ఎన్నికలలో ప్రజా వ్యతిరేక బిజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధం కావాలని ముసలి సతీష్ పిలుపునిచ్చారు. ఈ నెల 16న జరిగే భారత్‌బంద్‌లో రైతులు వ్యవసాయ కార్మికులు లక్షలాదిగా పాల్గొనాలని కోరారు. నరేష్, సమ్మక్క, నాగరాజు, రాజు, బాయమ్మ, భీమా, లక్ష్మి, సారయ్య, సంజయ్, కమల, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకం ధరఖాస్తుల వివరాల పరిశీలనకు విద్యుత్ అధికారులు సన్నద్ధం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని వినియోగదారులు గృహజ్యోతి పథకం కోసం ప్రజా పాలన కార్యక్రమంలో అందజేసిన సమాచార ధృవీకరణ పత్రంను విద్యుత్ అధికారులు పరిశీలించనున్నారని పర్యవేక్షక ఇంజనీర్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున వినియోగదారులు ప్రజాపాలన ధరఖాస్తు రశీదు, ఆహార భద్రత కార్డు (రేషన్‌కార్డు)నెంబర్, ఆధార్‌కార్డు నెంబర్ అందుబాటులో ఉంచుకోవాలని, ఒకవేళ ఏదైనా కారణం వల్ల సిబ్బంది వచ్చినప్పుడు వినియోగదారులు అందుబాటులో లేకపోతే పైన తెలిపిన వివరాలను మీ దగ్గరలోని గల విద్యుత్ సహాయ ఇంజనీర్ కార్యాలయంలో కాని, లేదా విద్యుత్ సహాయ గణక అధికారి కార్యాల యంలో కాని వివరాలను ధృవీకరించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా జాకీర్ హుస్సేన్ 127వ జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సారపాకలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భారతరత్న, భారతదేశ మూడవ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్ ముఖ్య అతిధిగా పాల్గొని జాకీర్ హుస్సేన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మళ్ళీ కృష్ణ, చిరంజీవి, షేక్ మీరా, ప్రభాకర్, కిరణ్, మహిళా మండల అధ్యక్షురాలు గోనె రేణుక, కామేశ్వరిచౌదరి వెంకట రావమ్మా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ధరఖాస్తుల సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :



ప్రజాపాలన మహాలక్ష్మీ పథకం ధరఖాస్తుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ క్షేత్రస్థాయిలో గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చింతకాని మండలం వందనం, రఘునాధపాలెం మండలం వివిపాలెం గ్రామాలలో సర్వే ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం సర్వే ప్రక్రియలో చేర్చిన అంశాలను పారదర్శకంగా పాటించాలని, మహాలక్ష్మీ పథకం కింద రూ. 500లకు అందించి గ్యాస్ సిలిండర్ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ధరఖాస్తుల్లో గ్యాస్ ఏజన్సీ పేరు, వినియోగదారుని నెంబరు పొందుపర్చని చోట వివరాలు వివరాలు సేకరించాలన్నారు. కుటుంబం యూనిట్‌గా ధరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి అట్టి విషం నమోదు చేయాలన్నారు.లబ్ధిదారుల పరిశీలనలో ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని ఎంపీడీవో శ్రీనివాసరావు, రఘునాథపాలెం ఎంపీడీవో రామకృష్ణ, సర్వే నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా సెమీనార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభావాలు అనే అంశంపై గురువారం భక్త రామదాసు కళాక్షేత్రంలో సెమినార్ జరిగింది. సాయంత్రం 5 గంటలకు ప్రారంభం అయ్యే సెమినార్‌లో ప్రొఫెసర్ కే.నాగేశ్వర్ ముఖ్యవక్తగా ప్రసంగించారు. ఆల్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ప్రజాసంఘాల బాధ్యులు, పార్టీ శ్రేఖలంతా హాజరైనందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతురావు, సిఐటి రాష్ట్ర నాయకులు ఎం.సాయిబాబు, పార్టీ ప్రజాపంథ నాయకులు రాయల చంద్రశేఖర్, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు ఎం.జలీల్ పాషా, సిపిఐ, సిపిఎం, ఎంఎల్ పార్టీ ప్రజాపంథ కార్యదర్శులు, జిల్లా అఖిలపక్ష రైతు సంఘ నాయకులు వివిధ ట్రేడ్ యూనియన్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే మంచి ఆరోగ్యం: తహశీల్దార్ హుస్సేన్

**12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని బాధ్యతగా నిర్వహించాలి**

*కొణిజర్ల, ఫిబ్రవరి08,(ప్రభాతవార్త):*



తెలంగాణ ప్రభుత్వం ఈ నెల12న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో స్థానిక కొణిజర్ల మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తహశీల్దార్ హుస్సేన్ అధ్యక్షతన గురువారం మండలస్థాయి అధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల నివారణతోనే మంచి ఆరోగ్యాన్ని సాధించవచ్చని, అందుకు ప్రతిఒక్కరూ తమ పిల్లలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి విధిగా నులిపురుగుల నివారణ మాత్రలు(అల్బెండజోల్) వేయాలని, ఈ నెల12న జాతీయ నులిపురుగుల నివారణ దినోతనసవాన్ని పురస్కరించుకొని, మండల పరిధిలో కొణిజర్ల పెద్దగోపతి ప్రాథమిక వైద్యశాలల పరిధిలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకొని భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాధాకృష్ణ, రమేష్, హెల్త్ సూపర్‌వైజర్ రోజారాణి, సిహెచ్‌వో మధుసూదన్‌రావు, హెచ్‌సివో జాన్సన్, ఏసిడిపివో ఉషారాణి, పలువురు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# అతివేగం ప్రమాదాలకు కారణం

**ప్రతిఒక్కరూ విధిగా రోడ్డు భద్రతలను పాటించాలి**
**ప్రమాద నివారణకు డ్రమ్ములు అందించిన ఎంపిటిసి సత్యం**

*పినపాక, ఫిబ్రవరి 08, (ప్రభాతవార్త)*



మితిమీరిన అతివేగం కారణంగా తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వాహనదారులు రహదారి భద్రత నిబంధనలు తప్పక పాటించి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సిఐ శివప్రసాద్ సూచించారు. మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామం వద్ద జాతీయ రహదారిపై స్థానిక ఇ.బయ్యారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక తోగ్గూడెం ఎంపిటిసి చింతపంటి సత్యం సహకారంతో గ్రామ మూల మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు డ్రమ్ములు ఏర్పాటు చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ రోడ్డు భద్రతల్లో భాగంగా వాహనదారులకు, ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాలపై ప్రజా ప్రతినిధులు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. డ్రైవర్లకు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే డ్రైవర్లు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈనెల 14 వరకు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్‌ను, అదేవిధంగా కారు నడిపేవారు సీటుబెల్ట్ ధరించాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడవకూడదని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వ వద్దని కోరారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలు ముందుగా గుర్తించి వెంటనే ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, రహదారి కనిపించ కుండా ఉన్న చెట్లను తొలగించడం జరుగుతుందని అన్నారు. రద్దీగా ఉన్న ప్రాంతాల్లో చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను రోడ్డుకు ఇరువైపులా దూరంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మూలమలుపు వద్ద స్టాప్ డ్రమ్ములు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమవంతు బాధ్యతగా డ్రమ్ములు అందించినట్లు సిఐ ఎంపిటిసిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సత్యం, స్థానికులు వాహన డ్రైవర్లు, పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో చెకుముకి పోటీలు

**- డీఈవో కె.రాము**

*జనగామ టౌన్, ఫిబ్రవరి08 (ప్రభాతవార్త) :*




జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా జనగామలో మొదటిసారి నిర్వహించనున్న రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, పోటీల విజయవంతానికి విద్యాశాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్న జనగామ జిల్లాకేంద్రంలోని ఏకశిల బిఈడీ కళాశాలలో ఏర్పాట్ల విషయమై ఏర్పాటు చేసిన సమావేశంలో జెవివి జిల్లా అధ్యక్షులు మర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా సమావేశంలో డీఈవో రాము పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని 33జిల్లాల నుంచి హాజరయ్యే విద్యార్థులు, గైడ్‌టీచర్లు, తల్లిదండ్రులకు మూడురోజుల పాటు భోజనవసతి సౌకర్యం కల్పించడ జరుగుతుందని తెలిపారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శ్రీనాథ్ మాట్లాడుతూ 9వ తేదీ ఉదయం 11గంటలకు ప్రారంభ సమావేశం ఉంటుందని, దీనికి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, డాక్టర్ శశికిరణ్ మాజీ డైరెక్టర్ ఎన్ఐఎన్, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, నిట్ వరంగల్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, లక్ష్మారెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఆదినారాయణ, బీఎన్.రెడ్డి, కోయ వెంకటేశ్వరరావు హాజరు కానున్నారని తెలిపారు. ప్రారంభ సమావేశం అనంతరం రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలు జరుగుతాయని, సాయంత్రం 4గంటలకు జనగామ పురవీధుల గుండా కళ్లకు గంతలు కట్టుకుని బైక్‌నడిపే కార్యక్రమం ఉంటుందని, దీన్ని అందరు వీక్షించాలని కోరారు. అదేవిధంగా 10వ తేదీన ప్రఖ్యాతిగాంచిన సీసీఎంబీ, ఐఐసీటీ, శాస్త్రవేత్తలచే మీట్ ద సైంటిస్ట్ కార్యక్రమం ఉంటుందని సమాజంలో ఉన్న అపోహలకు సైన్స్ సమాధానాలు తెలుసుకోవాలనుకునే అందరూ రావాల్సిందిగా కోరారు. సాయంత్రం జనగామ చౌరస్తా నందు సైన్స్ కార్నివాల్ ఉంటుందని, ఇందులో ప్రజలు అద్భుతాలు అనుకునే వాటన్నింటిని చేసి చూపిస్తుందని, మంటల్లో నడవడం, సీసా పెంకులమీద నడవడం, మేకుల కుర్చీమీద కూర్చోవడం, మొండెంలేని తల లాంటి అద్భుతమైన విషయాలతో కూడిన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని సైన్స్‌ను అభిమానించే విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, కోశాధికారి లక్ష్మణ్, బాధ్యులు బాలరాజు, శ్రీనివాసచారి, శోభన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, కృష్ణ, మీడియా ఇన్‌చార్జి పి.చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన డీఐఈవో

*జనగామ టౌన్, ఫిబ్రవరి08 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లాలో రెండవవిడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు మూడవ రోజైన గురువారం ప్రారంభమైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వహించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో మంగళవారం నుంచి రెండవ విడత ఫిబ్రవరి 6నుంచి 10వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 269మంది విద్యార్థులు హాజరు కావాల్సిన ఉండగా 267మంది విద్యార్థులు హాజరు కాగా, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యార్థులు 257మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 231మంది విద్యార్థులు హాజరుకాగా, 26మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.




## ఉమ్మనేని లక్ష్మినారాయణ 13వ వర్ధంతి



*బోనకల్, ఫిబ్రవరి 08, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో ఉమ్మనేని లక్ష్మి నారాయణ 13వ వర్ధంతి గురువారం స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎంపిటిసి జొన్నలగడ్డ సునీత జెండా ఎగుర వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్, సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ, స్థూపానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాదినేని నారాయణ మాట్లాడుతూ లక్ష్మి నారాయణ పార్టీలకు అతీతంగా పని చేశారని, పార్టీ ఏ పిలుపునిచ్చినా తు.చ తప్పకుండా అనేక కార్యక్రమాల్లో పాల్గొనే వారని, కులబేధాలు లేకుండా అందరితో సమానంగా ఉండేవారని, లక్ష్మి నారాయణ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు అనంతరం వారి కుటుంబ సభ్యులు భార్య ఉమ్మనేని నాగేంద్రమ్మ, కోడలు ఉమ్మనేని సత్యవతి, తమ్ముడు ఉమ్మనేని జానకి రామయ్య, ఉమ్మనేని సురేష్, కుమార్తె ఉమ్మనేని సేవా ఫౌండేషన్ ఫౌండర్ దామ స్వరూప, అల్లుడు దామ నాగేశ్వరరావులు నివాళ్లర్పించారు. వర్ధంతి సందర్భంగా ఒకనిరుపేదకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు, సిపిఎం గ్రామ కార్యదర్శి ఏదునూతల లక్ష్మణరావు, కోట కాటయ్య, కళ్యాణపు బుచ్చయ్య, కళ్యాణపు నాగేశ్వరరావు, పుచ్చకాయల వలరాజు, వార్డు సభ్యుడు పొన్నం రాంబాబు, సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళ్లర్పించారు.

## ప్రజాపాలన దరఖాస్తుల సర్వే

**క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్**



*చింతకాని, ఫిబ్రవరి 08, (ప్రభాతవార్త)*

ప్రజాపాలన, మహాలక్ష్మి పథకం దరఖాస్తుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. గురువారం మండల పరిధిలోని వందనం గ్రామంలో సర్వే ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్వే ప్రక్రియలో చేర్చిన అంశాలను పారదర్శకంగా పాటించాలని, మహాలక్ష్మి పథకం కింద రూ.500లకు అందించే గ్యాస్‌సిలిండర్ పథకాన్ని అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. దరఖాస్తుల్లో గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుని నెంబర్ పొందుపర్చని చోట వివరాలు సేకరించాలన్నారు. కుటుంబం యూనిట్‌గా దరఖాస్తులు పరిశీలించాలన్నారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి ఆ విషయం నమోదు చేయాలన్నారు. లబ్దిదారుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఓ శ్రీనివాసరావు, సర్వే నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి... ఆరోగ్య పరిరక్షణకు క్రీడా సంబురాలు ఉపయోగపడతాయి



కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త): మానసిక ఒత్తిడి, ఆరోగ్య పరిరక్షణకు క్రీడా సంబురాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో భద్రాద్రి సంబురాల పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలోనాన్ గెజిటెడ్, ఉద్యోగులు ఈ క్రీడా సంబురాల్లో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు, సాయి భార్గవ్ చైతన్య, వీరబాబు, సోమయ్య, రాంనర్సయ్య, ఉష, శివ, నందిని, విజయలక్ష్మి, నరసింహారావు, కిషోర్, రితీష్, సందీప్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## అబ్దుల్‌కలాంలో సైబర్ క్రైమ్స్, ర్యాగింగ్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం



కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త): వేపలగడ్డలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు డీఎస్పీ రెహామాన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ క్రైమ్స్ ర్యాగింగ్, డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు



చేశారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బులను దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుంచి డబ్బులు పుఒగొట్టుకున్నట్లైతే వెంటనే స్పందించి 1930 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాళ్ల ఖాతా నుంచి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని అన్నారు. మహిళల కోసం పోలీస్ శాఖ తరపున షీటీమ్స్ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీస్ వారిని సంప్రదించాలని అన్నారు. తెలిసి తెలియక కొంత మంది అమాయకులు ఆన్‌లైన్, మెసేజ్ రూపంలో వచ్చినలింకులను క్లిక్ చేసి తెలియకుండా పోగొట్టుకుంటున్నారని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహామాన్, చుంచుపల్లి సీఐ పెద్దన్న కుమార్, సుజాతనగర్ ఎస్సై సోమేశ్వర్, కళాశాల యాజమాన్యం వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, సీతారాంప్రసాద్, శ్రీకాంత్‌విద్యార్థులు పాల్గొన్నారు.

### గృహజ్యోతి పథకం కోసం విద్యుత్ సిబ్బందికి సహకరించండి

కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త): నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకం కోసం ప్రజాపాలనలో అందజేసిన సమాచార ధృవీకరణ విద్యుత్ సిబ్బంది ద్వారా జరుగుతుందని విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్ తెలిపారు. విచారణకు వచ్చే సిబ్బందికి ప్రజాపాలన ధరఖాస్తు రశీదు, ఆహార భద్రతకార్డు నంబర్, ఆధార్ కార్డు నంబర్ చూపాల్సి ఉంటుందని విద్యుత్ వినియోగదారులు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఒకవేళ ఏదైనా కారణం వల్ల సిబ్బంది వచ్చినప్పుడు మీకు అందుబాటులో లేనట్లైతే పైన తెలిపిన వివరాలను మీ సమీపంలో ఉన్న విద్యుత్ సహాయ ఇంజనీర్ కార్యాలయంలో కానీ విద్యుత్ సహాయ గణక అధికారి కార్యాలయంలో కానీ వివరాలను అందజేయాలన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గావ్‌చలో కార్యక్రమం





చుంచుపల్లి, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త): బీజేపీ అధినాయకత్వం ఆదేశాల మేరకు గావ్‌చలో అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. బీజేపీ యువ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భానుప్రకాష్ ఆధ్వర్యంలో ఆదిత్య, మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వప్నలు ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడారు. రుద్రంపూర్ పంచాయతీలో పర్యటించి మాట్లాడారు. గౌతంపూర్ పంచాయతీలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజాపంథా బహిరంగ సభ పోస్టర్ల ఆవిష్కరణ



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త): దేశంలో సమసమాజ స్థాపన కోసం పనిచేస్తున్న సీపీఐఎంఎల్ ప్రజాపంథా, పీసీసీ సీపీఐ, సీపీఐ ఎంఎల్ రివల్యూషన్ ఇన్సివేటివ్ మూడు విప్లవ పార్టీల విలీనం సందర్భంగా ఖమ్మంలో వచ్చేనెల 3వ తేదీన జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ మేరకు మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. 3వ తేదీన మహాసభతో పాటు 4,5 తేదీల్లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను పాల్వంచ పట్టణం, కుంటినాగులగూడెంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నూపా భాస్కర్, నిమ్మల రాంబాబు, పూనెం రమేష్, రాయభారపు వెంకటేశ్వర్లు, సంజీవరావు, గోనెల రమేష్, తాటి నాగరాజు, రాం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ పథకానికి వచ్చిన ధరఖాస్తుల్లో తప్పిదాలను సవరించాలి





కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త): ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మీ పథకానికి వచ్చిన ధరఖాస్తుల్లో తప్పిదాలను సవరించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ మధుసూధన్‌రాజు తెలిపారు. గురువారం ప్రజాపాలన మహాలక్ష్మీ పథకం ధరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణపై మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత ఏడాది డిసెంబర్ 28వ తేదీన నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించినట్లు చెప్పారు. ఆ ధరఖాస్తుల్లో మహాలక్ష్మీ పథకానికి లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో 72,500 గ్యాస్ కనెక్షన్లు విచారణ చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. విచారణ బృందాలకు లాగిన్స్ ఇచ్చినట్లు చెప్పారు. ప్రతీ గ్రామ పంచాయతీకి నాలుగు బృందాలు, మున్సిపల్ వార్డులకు ఇద్దరిని నియమించినట్లు చెప్పారు. పలువురు గ్యాస్ వివరాలను సమర్పించలేదని గ్రహించినట్లు చెప్పారు. ఈ నెల 10 వరకు గ్రామాల్లో పర్యటిస్తాయని చెప్పారు. ధరఖాస్తులలో గ్యాస్ ఏజెన్సీ పేరు, కన్స్యూమర్ నంబర్, రేషన్ కార్డు నంబర్ లాంటి వివరాలను సరిగా పొందుపర్చలేదని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరూ నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచేసేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రుక్మిణి దేవి, ఈడీఎం విజయసారధి, మున్సిపల్ కమీషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.





## సోమరాజును పరామర్శించిన మాలమహానాడు నాయకులు



కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త): జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గం రామవరం నాయకుడు, సలమంత్రి అయిన సోమరాజు అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గత కొన్ని రోజులుగా ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జిల్లా మాలమహానాడు నాయకులు గురువారం ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూల రవీందర్, పగిడిపల్లి శ్రీకాంత్, తాడి భరత్ తదితరులు పాల్గొన్నారు.

### రేపటి నుంచి గణేష్ టెంపుల్‌లో మాఘమాసం పూజలు

కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త): జిల్లా కేంద్రంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి ఆలయంలో మాఘమాసం 2024ను పురస్కరించుకొని ఈ నెల 10 నుంచి వచ్చేనెల 12వ తేదీ వరకు నెల రోజులు శ్రీ ఛాయా ఉషా పద్మిని సమ్మేత సవిత్ర సూర్యనారాయణ స్వామి వారికి ప్రీతిగా ప్రతీ రోజు సూర్యనమస్కారాలు జరుగుతాయని ఆలయ ఈవో సులోచన ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు నెల రోజులు పాటు జరిగే ఈ మాఘమాస సూర్యారాధన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## 16న బొగ్గు ఉత్పత్తి స్తంభించాలి: ఏఐటీయూసీ నేత శేషయ్య



కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూఈ నెల 16వ తేదీన జరిగే సమ్మె బందులో సింగరేణి పర్మినెంట్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనగని బొగ్గు ఉత్పత్తిని, సంస్థ కార్యకలాపాలను స్తంభింపజేయాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ సలహాదారు దమ్మాలపాటి శేషయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో గురువారం జరగబోయే యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల కష్టార్జితాన్ని పరిశ్రమల యాజమాన్యాలు, కార్పోరేట్ సంస్థలకు తాకట్టు పెడుతోందని అన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను కార్మికులకు నష్టం చేసే విధంగా మార్పి వేస్తున్నారని విమర్శించారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతూ కార్మికులను, ఉద్యోగులను, నిరుద్యోగులుగా మారుస్తున్నారని విమర్శించారు. బొగ్గు పరిశ్రమలను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వంగా వెంకట్, రమణమూర్తి, మల్లికార్జున్‌రావు, కత్తెర రాములు, నాగేశ్వరరావు, క్రిష్టఫర్, అశోక్, చందర్‌లు పాల్గొన్నారు.

## జిల్లాలో మొత్తం 9,84,906 మంది ఓటర్లు

కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త): జిల్లా తుది ఓటరు జాబితాను కలెక్టర్ ప్రియాంక ఆలయ ప్రకటించారు. జిల్లాలో మొత్తం 9,84,906 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీరిలో పురుషులు 4,78,685 మంది, మహిళలు 5,06,165 మంది, ఇతరులు 56 మంది, ఎన్ఆర్ఐలు 53 మంది, సర్వీస్ ఓటర్లు 728 మంది ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

## సేవాభారతి ఆధ్వర్యంలో సైబర్ ఆర్థిక మోసాలపై అవగాహన సదస్సు



కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):
కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో సేవా భారతి ఆధ్వర్యంలో వివేకానంద యువ కేంద్రంలో సైబర్ ఆర్థిక మోసాలు, నివారణ, పరిష్కారం అనే అంశాలపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పాతూరి పాండురంగ విఠల్ రిసోర్స్ పర్సన్‌గా మాట్లాడారు. ఆర్థిక లావాదేవీలన్నీ డిజిటలైజేషన్ అవుతున్న ఈ తరుణంలో అందరూ సరైన అవగాహనతో ఉండాలని, ఆన్‌లైన్ లాటరీలో, ఫ్రీ గిఫ్ట్‌లు తదితర అంశాలకు ఆశపడి మోసపోకూడదని అన్నారు. ముఖ్యంగా యూపీఐ వాడే క్రమంలో పిన్‌నంబర్ డబ్బులు పంపడానికి మాత్రమేనని డబ్బులు రిసీవ్ చేసుకోవడానికి కాదని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం తప్పదు

నర్సంపేట,ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త
తెలంగాణ ప్రజలకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్ కొద్దిరోజుల్లో ఘోర పరాజయం తప్పదని ఎంపిపిఏ జిల్లా నాయకుడు కేతిరెడ్డి సదానందం అన్నారు.గురువారం నర్సంపేట మండలం నాగుర్లపల్లిలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయకూడదని,ప్రజా ఆకాంక్షల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా పని చేయాలని సూచించారు.హామీలు అమలు చేయని పక్షంలో ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి, కొత్తకొండ రాజమౌళి, గ్రామ పార్టీ కార్యదర్శి జవాజి చంద్రమౌళి, కందికొండ నరసింహస్వామి, కానుగంటి చంద్రమౌళి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాయాలైన విద్యార్థినిలను పరామర్శించిన విద్యార్థి సంఘాల నేతలు

నర్సంపేట,ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త
గాయాలైన విద్యార్థినిలను విద్యార్థి సంఘాల నేతలు పరామర్శించారు. చెన్నారావుపేట (దుగ్గొండి) సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల(బాలికల) విద్యార్థినిలు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్ కోసం విద్యార్థులు ఆటోలో ప్రయాణిస్తున్న క్రమంలో నెక్కొండ రోడ్ కాకతీయ నగర్ వద్ద ఆటో మరియు కారు అదుపు తప్పడం వలన ఆటోలో ఉన్న విద్యార్థినిలు గాయాలు కాగా ఇద్దరు విద్యార్థినిలు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం అంబులెన్స్ సహాయంతో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు బోట్ల నరేష్, గడ్డమీది బాలకృష్ణ, నల్ల రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే సాంఘిక సంక్షేమ గురుకుల అధికారులు ప్రైవేట్ వాహనాలలో విద్యార్థినిలను తరలించడం వలన ఈ ప్రమాదం చోటు చేసుకుంది.కావున జిల్లా అధికారులు తక్షణమే స్పందించి రమ్య, సంతోషిని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వివరించిన సాంఘిక సంక్షేమ గురుకుల అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త
పట్టణంలోని హనుమాన్‌బజార్‌లో దుండి రవిముదిరాజ్ అత్తమ్మ కురవి సత్తెమ్మ మరణించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మాజీ ఉపా సర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు రామారపు రాము, బొమ్మెరబోయిన రమేష్‌యాదవ్, బెజ్జంకి వెంకటేశ్వర్లు, వడ్డె సూర్యనారాయణ, ముద్రబోయిన శ్రీకాంత్, పెండ్యాల రాజశేఖర్, మహ్మద్ పాషా, బండి చిన్ని, రాయరాకుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం కోసం వివరాలు సేకరించిన సిబ్బంది



జూలూరుపాడు, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):
మండలంలోని విద్యుత్ మీటర్ రీడింగ్‌తో పాటు గృహజ్యోతి పథకం కోసం విద్యుత్ సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. గురువారం జూలూరుపాడులోవిద్యుత్ రీడింగ్ తీయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ సతీష్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందేందుకు విద్యుత్ వినియోగదారులు బిల్లు ఇవ్వడానికి వచ్చిన సిబ్బందికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు ప్రజాపాలన దరఖాస్తు నంబర్ సెల్‌ఫోన్ నంబర్‌ను అందజేసి నమోదు చేసుకోవాలన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లికి గురువారం 108 సువర్ణ పుష్పాలతో అభిషేకం నిర్వహించారు. ఈవో రజినీ కుమారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## వాణిజ్య శాస్త్రంలో వనజకు డాక్టరేట్

నర్సంపేట, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త



కాకతీయ విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్రం పరిశోధకురాలు అంబోజి వనజ డాక్టరేట్ సాధించారు. కాగా కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డి ఒక ప్రకటనలో డాక్టరేట్‌ను ప్రకటించారు. ఆర్గనైజేషనల్ క్లైమేట్ ఇన్ సర్వీస్ సెక్టార్-ఏ స్టడీ ఆఫ్ సెలక్ట్ హెల్త్ కేర్ యూనిట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపైన సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ లభించింది. వరంగల్‌కు చెందిన వనజ కేయూ వాణిజ్యశాస్త్రం ఆచార్యులు డాక్టర్ సత్యవతి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ తనకు డాక్టరేట్ సహకరించిన ఆచార్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్షా సమాగ్రి పంపిణి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త
చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం పరీక్షా సమాగ్రి పంపణి చేశారు. గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ములుక సాంబయ్య, లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ సహకారం ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. వార్షికపరీక్షల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పాపమ్మ, లీడ్‌ఫౌండేషన్ చైర్మన్ కానుల రవికుమార్, ఉపాధ్యాయులు కిషోర్, రవి, ఉమాదేవి, రజిని, శ్రీనివాస్‌రెడ్డి, నిర్మలదేవి, అనిల్‌కుమార్, సిఆర్‌పి సంపత్, కుమారస్వామి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ సరెండర్

కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):
కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.కుమారస్వామిని ప్రిన్సిపల్ సెక్రటరీ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ కార్యాలయానికి సరెండర్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకంలో విధుల పట్ల నిర్లక్ష్యంతో పాటు కీలకమైన విచారణ కోసం న్యూఢిల్లీలోని షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ ముందు వ్యక్తిగతంగా హాజరుకావాలని ముందస్తు సూచనలు ఇచ్చినప్పటికీ గైర్హాజరుకావడం జరిగిందని చెప్పారు. కార్యస్థానంలో అందుబాటులో ఉండకపోవడం వల్ల వైద్య సేవలు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పనితీరుపై జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశాలకు హాజరు కాకపోవడం అనేక నిర్లక్ష్యాల వల్ల ప్రజల ఇబ్బందులను గమనించి అతనిని సరెండర్ చేసినట్లు చెప్పారు. జిల్లాలో డాక్టర్ కుమారస్వామి సేవలు ఇకపై అవసరం లేదని భావించి పరిసరాలను ప్రయోజనాల దృష్ట్యా అతని విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి తదితర అంశాల కారణాల వల్ల అతనిపై అవసరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సిఫార్సు కూడా చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడదాం



చండ్రుగొండ, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):
ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన పారిశుధ్యం కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెడదామని ఎంపీపీ బానోత్ పార్వతి అన్నారు. మండల కేంద్రం చండ్రుగొండలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం చేపట్టిన పారిశుధ్యం కార్యక్రమంలో ఆమె పాల్గొని చీపురుపట్టి ఆవరణలో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్యం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇల్లు, ఇంటితో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీవో రేవతి, ఎంపీవో తోట తులసీరాం , నాయకులు భోజ్యా నాయక్, కొడుమూరి దయాకర్‌రావు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



చండ్రుగొండ, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):
పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు మండల ప్రత్యేక అధికారి సంజీవరావు సూచించారు. మండల కేంద్రం చండ్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యాభ్యాసం తీరు తెన్నులను ఆయన పరిశీలించారు. క్రమశిక్షణతో మెలగాలని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పట్ల గౌరవంగా మెలగాలనానరరు. జీవితంలో అల్లరి ఉండాలని, జీవితమే అల్లరి చేసుకోకూడదని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో రేవతి, ఎంపీవో తులసీరాం పాల్గొన్నారు.

# మంచి తనానికి మారుపేరు కోరం

**-అందరినీ వరుసలతో పలకరించే గుణం**
**-భారీ మెజారిటీ అందుకు ప్రధాన కారణం**
**-రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ**





**ఇల్లెందు, ప్రభాతవార్త:**
మనిషి కురసే. మనసు వెన్న. గత ముప్పై ఏళ్ల రాజకీయ చరిత్రలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఒంటరిగా నెలబడ్డాడు. ఆయన వెంట మేమున్నామంటు, స్వచ్ఛందంగా కార్యకర్తలు నిలబడ్డారు. మంచి తనానికి మారు పేరుకావడంతో ఆయనను నమ్ముకున్న వారంతా గీతదాటలేదు. హంగూ ఆర్భాటం లేకుండా సాధాసీదాగా ఉండే ఎమ్మెల్యే కోరం కనకయ్య నేపథ్యంలో ప్రభాతవార్త ప్రత్యేక కథనం...

అక్క, బావ, అన్న, తమ్ముడు అనే సంబోదనతోనే ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రజలకు చాలా దగ్గరయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరినీ పేరుతోటి పలకరించే గుణం ఆయన సొంతం. ఎక్కడ ఉన్నప్పటికీ చరవాణిలో మాట్లాడేటప్పుడు నెంబర్ గుర్తుపెట్టుకొని మరి మాట్లాడటం ఆయనకు ఆయనవాయితీ. ఫోన్‌లోనూ అదే సంభాషణ, అందుకే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఊహించని మెజారిటీ సాధించి విజయకేతనం ఎగరవేశారు. ఇల్లెందు నియోజకవర్గ చరిత్రలో 57వేల పైచిలుకు ఓట్లతో గెలవడమనేది ఆశామాషి కాదు. ఒకప్పుడు ఇల్లెందు నియోజకవర్గం విప్లవ కమ్యూనిష్టు పార్టీలకు కంచుకోట. రోజులు గుడుస్తున్న కొద్ది ఆపార్టీలు మసకబారుతూ వచ్చాయి. రానురాను కాంగ్రెస్ బలమైన పునాది స్థిరపరుచుకుంది. 2009లో జరిగిన పునర్విభజన తర్వాత విప్లవ కమ్యూనిష్టు పార్టీలు గల్లంతయ్యాయి. కేవలం తెదేపా, కాంగ్రెస్ మాత్రమే నిలబడ్డాయి. 2009లో జరిగిన ఎన్నికల్లో కోరం కనకయ్యపై స్వల్ప ఓట్లతో ఊకే అబ్బయ్య విజయం సాధించారు. ఆ తర్వాత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తిరుగులేకుండా పోయింది. ఇల్లెందు నియోజకవర్గంపై కాంగ్రెస్ జెండా ఎగరవేసింది. ఇదంతా ఒక ఎత్తైతే కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్యో కోరం కనకయ్య మంచి నడవడికతో ప్రజలతో మంచిగా మాట్లాడటం ఆయనకు ఆయనవాయితి. కాంగ్రెస్ ఓటు బ్యాంకుతో సంబందం లేకుండా ఆయనకు స్వచ్ఛందంగా ఆయనకు ఆదరణ ఉండటం గమనార్హం.

### వ్యక్తిగతంగా సౌమ్యుడు..అభివృద్ధికి ఆధ్యుడు

కోరం కనకయ్య వ్యక్తి గతంగా సౌమ్యుడనే ముద్ర నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ఎటువంటి భేదాభిప్రాయం లేకుండా అందరినీ పేరు పేరున పలకరిస్తాడు. ఇంకా చెప్పాలంటే పేద నిరుపేద భేదాభిప్రాయం లేకుండా అందరిని కులుపుకుని ముందుకెళ్లడం ఆయనకే దక్కుతుందని చెప్పొచ్చు. 2014లో విజయం సాధించిన కోరం కనకయ్య సుమారు రూ.1200కోట్లు ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధికి నిధులను తీసుకొచ్చారు. ఇల్లెందు చరిత్రలో ఇది పెద్ద విజయమనే చెప్పొచ్చు. గతాన్ని పరిశీలిస్తే పేద నిరుపేదలను ఆదుకున్న సందర్భాలు కోకొల్లలనే చెప్పొచ్చు. గీతకార్మికులకు ఫించన్లు ఆయన హయాంలోనే ఎక్కువ. మండలాలవారీగా పరిశీలస్తే బయ్యారం మండలంలో 5040 కుటుంబాలు ప్రభుత్వ పరంగా కోరం కనకయ్య హయాంలో లబ్దిపొందాయి. టేకులపల్లి మండలంలో 4650 కుటుంబాలు, కామేపల్లి మండలంలో 5250, ఇల్లెందు మండలంలో 9960, ఇల్లెందు పట్టణంలో 4050, గార్ల మండలంలో 4320మంది ఫించన్లు అందించిన ఘనత కోరం కనకయ్యకే దక్కింది. ప్రభుత్వ పథకాలను పేద, నిరుపేదలకు చేర్చడంలో సఫలీకృతుడయ్యాడు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో 2014లో విజయం సాధించిన తీరుగనే రెట్టింపు అభివృద్ధి చేస్తాడని అందరూ ముక్త కంఠంతో పేర్కొంటున్నారు.

# ఇక గృహ జ్యోతి



**200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కసరత్తు**

**క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్న విద్యుత్ సిబ్బంది**

**రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకోవాలని ప్రాథమికంగా నిర్ణయం**

**కరకగూడెం,ప్రభాతవార్తః**
అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గృహ అవసరాలకు 200 యూనిట్లుఉచిత విద్యుత్ హామీ అమలు కోసం గాను విద్యుత్ శాఖ ప్రత్యేకంగా యాప్ రూపొందించింది సంబందిత యాప్‌లో విద్యుత్ వినియోగదారుల సర్వీస్ రేషన్‌కార్డు,ఆధార్ కార్డు,సెల్‌నెంబర్‌ల అనుసందానం చేసేందుకుగాను వివరాలను నమోదు చేస్తున్నారు. విద్యుత్‌శాఖ ఏఈ నరేందర్‌రెడ్డి గురువారం కరకగూడెం మండలంలో ఇంటింటికి వెళ్లి యాప్ ద్వారా వినియోగ దారుల సర్వీస్ నెంబర్ వివరాలను అనుసందానించే ప్రక్రియను ప్రారంబించారు. తద్వారా 200 లోపు యూనిట్ల విద్యుత్‌ను వాడే వినియోగదారుల సమాచారం మొత్తం నమోదు అవుతుంది.ప్రతి నెల ఇంటింటికి వెళ్లి మీటర్ రీడింగ్ నిర్వహించే సిబ్బందికే అనుసందానించే వివవరాలు నమోదు చేసే బాద్యతను అప్ప చెప్పారు.సంబందిత నమోదు ప్రక్రియను ఆయా ప్రాంతాల డీఈ,ఏడీఈ,ఏఈ,సబ్ ఇంజనీర్లు పర్యవేక్షించనున్నారు.

### అద్దె ఇంటికి కూడా

స్వంత ఇల్లు లేకుండా కిరాయి ఇంటిలో నివసించే విద్యుత్ వినియోగదారులు కూడా గృహజ్యోతికి అర్హులే.వారుకూడా విధిగా ఆధార్,రేషన్‌కార్డు,ఫోన్ నెంబర్లను ఇంటి విద్యుత్ సర్వీస్‌కు అనుసందానించుకోవాలి.దీని వల్ల ఇంటికి సంబందించి యాజమాన్యం మారదు.ఈ పథకంకోసం కిరాయిదారులందరు తాము అద్దెకున్న ఇంటి విద్యుత్ సర్వీస్ నెంబర్‌కు తమ ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు,సెల్‌ఫోన్ నెంబర్ల వివరాలను అనుసందానం చేసుకోవాల్సి ఉంటుంది.

### వినియోగ దారులు సహకరించాలి

ట్రాన్స్‌కో సిబ్బంది యాప్‌లో వివరాల నమోదుకోసం ఇంటికి వచ్చినప్పుడు విద్యుత్ వినియోగదారులు ప్రతీ ఒక్కరూ రేషన్,ఆధార్ కార్డులను అందుబాటులో ఉంచుకోవాలి. సిబ్బంది యాప్ ద్వారా మీటర్ రీడింగ్‌తోపాటు రేషన్,ఆధార్‌కార్డు నెంబర్లు,సెల్‌ఫోన్ నెంబర్లు నమోదు చేసుకుంటారు.ప్రతీనెల ట్రాన్స్‌కో సిబ్బంది మీటర్ రీడింగ్ నమోదు బిల్లుకోసం ఇంటింటికి వస్తారు.వాటితోపాటు వినియోగదారుల వివరాలను నమోదు చేసి సర్వీస్‌నెంబర్‌కు అనుసందానిస్తారు.సెల్‌ఫోన్ నెంబర్ నమోదు చేసిన పిదప ఎలాంటి సమాచారంఅయినా అందేందుకు అవకాశం ఉంటుంది.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.సంభందిత వివరాల నమోదు కోసం వచ్చే సిబ్బందికి వినియోగ దారులు సహకరించాలి.

## 13 నుండి వాలీబాల్ టోర్నమెంట్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
నెల 13,14,15 తేదీలలో దుమ్ముగూడెం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు జరగనున్నాయి. ఆర్లగూడెంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొర్సా రాముడు (రెడ్డి) జ్ఞాపకార్ధంగా వాలీబాల్ టోర్నమెంట్ జరగనుండగా మొదటి బహుమతి రూ.10వేలు, మెడల్స్, రెండవ బహుమతి రూ.8వేలు, మెడల్స్ ఇవ్వబడునని నిర్వాహకులు తెలియజేశారు. ఆసక్తి గల వారు రూ.500 ఫీజు కట్టి టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చునని అన్నారు. వివరాలకు కొర్సా నరసింహారావు (ఉపసర్పంచ్) 6300038154, పాయం సుమంత్ 7981524194, పాయం వీరస్వామి 6303627912 సంప్రదించాలని సూచించారు.

## బుల్లితెరపై పాఠాలు బోధించిన గిరిజన గురుకులం బాలికలు

**భద్రాచలం, ప్రభాతవార్త :**





సూపర్ స్టూడెంట్స్ టీ-సాట్ లైవ్ ప్రోగ్రాంలో భాగంగా భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన బాలికలు హైద్రాబాద్‌లో బుల్లి తెరపై పాఠాలు బోధించి ఔరా అనిపించారు. 9వ తరగతి చదువుతున్న ఆర్.మౌనిక తెలుగులో శతక పద్యం పాఠం బోధించగా, ఇంటర్ ఫస్టీయర్ హెచ్ సీ గ్రూప్ చదువుతున్న బీ.జమున ఎకనామిక్స్‌లో మనీ బ్యాంకింగ్ సిస్టం పాఠం బోధించింది. ఈ ఇరువురు బాలికల ప్రతిభను తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల, సోషల్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరి కే.సీతలక్ష్మి ఐఏఎస్, డిప్యూటీ సెక్రటరి శ్రీనివాసరెడ్డిలు మెచ్చుకున్నారు. ఈ బాలికలకు ప్రశంసాపత్రంతో పాటు నగదు బహుమతి అందజేశారు. ఈ విద్యార్థులను గురువారం గిరిజన గురుకులం ఆశ్రమ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఎం.దేవదాసు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల టీచర్‌లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె, భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



మోడీ విధానాలు దేశ ప్రయోజనాలకు గుడ్డలు పెట్టు వంటివి అని, ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని, ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చ వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు యలమంచి రవికుమార్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.బీ.నర్సారెడ్డిలు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బంధ్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్‌లో కార్మికులు, రైతులు, కూలీలు సమస్త ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు గడ్డం స్వామి, సీఐటీయూ నాయకులు అజయ్‌కుమార్, రాయల రాములు, విద్యార్థి సంఘం నాయకులు, ఎస్.భూపేంద్ర, గిరిజన సంఘం నాయకులు కే.రవి, ఎన్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ పథకానికి లబ్దిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలి

## టెలీ కాన్ఫరెన్స్‌లో అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**ఖమ్మం,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకానికి లబ్దిదారుల క్షేత్ర తనిఖీలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నుండి ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో గ్యాస్ సిలిండర్ పథకం క్షేత్ర తనిఖీలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహాలక్ష్మి పథకం కింద రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందించేందుకు లబ్దిదారుల క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో ఈ పథకం కొరకు 3లక్షల 20వేల 605లు ధరఖాస్తులు రాగా, 1లక్షా 70వేల 655 రేషన్ కార్డు డెటా బేష్‌తో మ్యాపింగ్ అయి ఉన్నట్లు ఆయన తెలిపారు. మిగులు 1లక్షా 49వేల 950ధరఖాస్తులపై క్షేత్ర తనిఖీలు



చేయాలన్నారు. ధరఖాస్తుల్లో గ్యాస్ ఏజన్సీ పేరు, వినియోగదారుని నెంబరు పొందపర్చని చోట వివరాలు సేకరించాలన్నారు. కుటుంబ యూనిట్‌గా ధరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో 34మంది గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నట్లు ప్రతి వినియోగదారుడు గ్యాస్ కనెక్షన్‌ను ఆధార్‌తో లింక్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి అట్టి విషయం నమోదు చేయాలన్నారు. లబ్దిదారుల పరిశీలనలో ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. ఈ సమీక్షలో జడ్పీ సీఈవో అప్పారావు, డీపీవో హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, ఖమ్మం ఆర్డీవో జి గణేష్, ఏస్డీసీ ఎం రాజేశ్వరి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎస్వో అంకుర్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఎస్వో విమల్, డిస్ట్రిబ్యూటర్లు కిరణ్, మనోజ్, వాసు, నగేష్, అధికారులు పాల్గొన్నారు.






## వడ్డెర సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పల్లపు వెంకన్న నియామకం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశంలో వడ్డెర సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకన్నను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు, గౌరవ అధ్యక్షులు రాయల సీతయ్య, ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేశ్వర్లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దేరంగుల బ్రహ్మం మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా పరిధిలో విస్తృతంగా పర్యటించి వడ్డెర, వడ్డీలు, వడ్డె, వద్ధి, వడియ, వడియ రాజుల కులాలను రాజ్యాధికార దిశగా చైతన్య పరుస్తూ, వడ్డెరల అభివృద్ధి కొరకు పాటుబడుతూ వారికి అండగా ఉంటారని ఆశిస్తూ పల్లపు వెంకన్నను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వడ్డెరకులాలకు చట్ట సభల్లో 20 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు జాతిని జాగృత పరచాల్సిందిగా, అలాగే వడ్డె ఓబన్న, జ్యోతిరావు పూలే, పెరియార్, అంబేద్కర్‌ల భావజాల వ్యాప్తి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వల్లెపు సోమరాజు, బత్తుల నాగేశ్వరరావు, పిట్ల కృష్ణమూర్తి, తమ్మిశెట్టి వెంకటనారాయణ, బత్తుల తిరుమలరావు, తమ్మిశెట్టి పరశురాం, పల్లపు వెంకన్న, పల్లపు రాము, దేరంగుల రామారావు, చల్లా హనుమంతు, బండారి సురేష్, కుంచపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మల్టీ డిపార్టుమెంటల్ అవగాహన సదస్సులు

### -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి:8**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మల్టీ డిపార్టుమెంటల్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఏరియా కన్వీనర్ జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీకేఓసీ-4, ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన మల్టీ డిపార్టుమెంటల్ అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరం అంకిత బావంతో పనిచేయాలని అన్నారు. సమిష్ట కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదామని అన్నారు. రక్షణతో కూడిన ఉత్పతికి పాటుపడుతూ ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు ఆదర్శంగా నిలుద్దామని అన్నారు. తొలుత మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే అంశాలపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 10 వరకు ఏరియాలో మల్టీ డిపార్టుమెంటల్ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వీసం కృష్ణయ్య, యం. నర్సి రెడ్డి, సలగల రమేష్, లక్ష్మీపతిగౌడ్, కే. వెంకట్రావు, అనురాధ, శ్రీనివాస్, మదార్‌సాహెబ్, ఏరి యా కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ ప్రక్రియ వంద శాతం పూర్తి చేయాలి



### ఏ రేషన్ షాప్ నుంచి అయినా ఈకేవైసీ నమోదు చేసుకోవచ్చు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**ఖమ్మం,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

ఈ నెలాఖరులోగా ఈకెవైసీ ప్రక్రియ 100శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ అధికారులను గురువారం ఆదేశించారు. నూతన కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అధికారులతో ఈకేవైసీ నమోదుపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో ఇప్పటి వరకు 70శాతం ఈకేవైసీ నమోదు చేసుకున్నట్లు తెలిపారు. తక్కువ నమోదులు ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పౌరసరఫరాల డీటీలు ఆయా రేషన్ డీలర్లతో సమావేశమై ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈకేవైసీ నమోదుకు రేషన్ కార్డు లబ్దిదారులు, కుటుంబ సభ్యులు ఆయా రేషన్ డీలర్ వద్దే కాకుండా వారు ఉన్న ప్రాంతానికి దగ్గరలో ఉన్న ఏ రేషన్ డీలర్ వద్ద అయినా రేషన్ కార్డు నెంబరుతో ఈకేవైసీ పూర్తి చేసుకోవచ్చున్నారు. 100శాతం ఈకేవైసీ పూర్తికి పౌరసరఫరాల డీటీలు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈకేవైసీ నమోదుకు ఈ నేలాఖరు గడుదు ఉన్నట్లు, గడువును పొడిగించేది లేదని ఈ అవకాశాన్ని రేషన్ కార్డు లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్షలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, సివిల్ సప్లయిస్ డీటీలు సురేందర్, సత్యనారాయణ, రామచందర్, విజయ్‌బాబు, నిస్సార్, ఆర్‌ఐలు తదతరులు పాల్గొన్నారు.

## సమ్మక్క, సారలమ్మల సేవలో సాదు రమేష్ రెడ్డి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు(బొక్కలగడ్డ) మున్నేరు వంతెన పక్కన ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం వద్ద దేవస్థానం పూజారి ఉప్పిసాయి ఆధ్వర్యాన నిర్వహించిన సమ్మక్క, సారలమ్మ మినీ జాతర సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి పాల్గొని వనదేవత మూర్తులను దర్శించుకుని మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మేడారం జాతర లాగా తలపిస్తున్న ఈ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని అన్నారు. వచ్చిన భక్తులకు, ప్రజలపై అమ్మవార్ల అనుగ్రహం ఎల్లవేళల్లో ఉండాలని ఆకాంక్షించారు. దాతలు ఫణీంద్ర సహకారంతో సుమారుగా 2వేల మంది దాకా పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, వారి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాళం సతీష్, పోలూరి రమేష్, ఎస్‌కే.జానీ మియా, శబరి స్వామి చౌదరి, ఒరుగంటి లైలా, బాబు చౌదరి, శ్రీను స్వామి చౌదరి, వెంకీ స్వామి చౌదరి, సైదులు స్వామి చౌదరి, త్రిపు, కళ స్వామి, చౌదరి, సాయి, మేరీ మాలక్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలు స్వచ్ఛందంగా పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొనాలి

అశ్వాపురం,ఫిబ్రవరి08,ప్రభాతవార్త.



గ్రామప్రజలు స్వచ్ఛందంగా పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొనాలని తహశీల్దార్ బి స్వర్ణ అన్నారు.మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు.అందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలు ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల సబ్‌సెంటర్ల ఆవరణలో వున్న పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు.మొండికుంట మల్లెలమడుగు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ బి స్వర్ణ రెండు గ్రామాలలో శ్రమదానంచేసి గ్రామాల ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారంరోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలలో గ్రామాలలోని యువకులు అగ్రభాగాన నిలిచి గ్రామాభివృద్ధికి తోడ్పడాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా వుంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మొండికుంట మల్లెలమడుగు ఎంపీటీసీలు కమటం నరేష్ బేతం రామకృష్ణ ఆర్ఐ నాగమణి అంగన్‌వాడీ టీచర్లు ఆశావర్కర్లు వీఓఏలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాటిపాముల

అశ్వాపురం,ఫిబ్రవరి08,ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్ మండలపరిధిలోని మొండికుంటకుచెందిన తాటిపాముల ఐలయ్యను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ గురువారం జిల్లా కార్యాలయంలో నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ నాయిబ్రాహ్మణ వృత్తి చేపట్టి జీవనం కొనసాగిస్తూ గత 15యేండ్ల క్రితం సాధారణ కార్యకర్తగా పార్టీలోకి చేరి రెండు పర్యాయాలు మండల అధ్యక్షుడిగా,యువమోర్చా జిల్లా కార్యదర్శిగా పనిచేసిన నాకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన రంగాకిరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతో పార్టీ నియమావళికి కట్టుబడి అందరి సూచనలు సలహాలతో అందరికి సహకరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఐలయ్య నియామకంపట్ల పార్టీ రాష్ట్రనాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి రాష్ట్ర కార్యవర్గసభ్యులు జంపన సీతారామరాజు పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొడియం బాలరాజు జిల్లా నాయిబ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు.

## బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా సరస్వతి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి8:



భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా చిర్రా సరస్వతి నియమించారు. ఈ మేరకు గురువారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ నియామక పత్రాన్ని ఆమెకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులురాలుగా రెండవసారి నియమించినందుకు పార్టీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం డా.కుమార స్వామి

కరకగూడెం,ప్రభాతవార్త:



పురాతన ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు సైతం నయం చేయవచ్చని ఆయుర్వేద మందులతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యధికారి డాక్టర్ కుమార స్వామి పేర్కొన్నారు.కరకగూడెం మండలం వెంకట్రాపురం,నర్స పేట,గ్రామంలో ఉచిత వైద్యశిబిరం,అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టి చిట్కాలు పాటిస్తే రోగాలు దరిచేరవని,నిద్ర లేమితో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని సూచించారు,ప్రతి దానికి ఇంగిష్ మందులు వాడటం ద్వారా లివర్,కిడ్నీలాంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని సూచించారు.వందేళ్ల చరిత్ర కలిగిన ఆయుర్వేదంలో అనేక రుగ్మతులు రూపుమాపిన చరిత్ర ఉందని వారు తెలిపారు.అనంతరం ఈ వైద్య శిబిరంలో 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాదాపూర్ డిసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన దోసపాటి

అశ్వాపురం,ఫిబ్రవరి08,ప్రభాతవార్త.




భద్రాద్రికొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వర్తించి ప్రస్తుతం హైదరాబాద్‌లోని మాదాపూర్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ వినీత్ ఐపీఎస్‌ను గురువారం శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## మహబూబాబాద్ ఎంపీ టికెట్ ఆదివాసీలకే ఇవ్వాలి

కరకగూడెం,ప్రభాతవార్త:



మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం టికెట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆదివాసీ గిరిజన తెగకు చెందిన వారికే కేటాయిం చాలని కరకగూడెం మండల ఆదివాసీ సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు చిరుమళ్ల మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు గురువారం డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో పినపాక, భద్రాచలం,ఇల్లెందు,డోర్నకల్,నర్స ంపేట,ములుగు,శాసనసభ సెగ్మెంట్లలో ఆదివాసీ ప్రజలే ఎక్కువగా ఉన్నారని మహబూబాబాద్ పార్లమెంటులో ఆదివాసీ అభ్యర్థికి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు.బీఆర్ఎస్‌పార్టీ అదిష్టానం ఈ విషయం పరిగణలోకి తీసుకోవాలని కోరారు.రాజకీయ అనుభవం ఉన్న ఆదివాసీ గిరిజన నాయకులకు టికెట్ కేటాయిస్తే బీఆర్ఎస్ గెలుపు సునాయాసం అవుతుందని తద్వారా మహబూబాబాద్ పార్లమెంటు అభివృద్ధి చెందుతుంది ఆయన అన్నారు.

## యాత్ర-2 చూసిన రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి8 :



మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంఘం నాయకులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు గురువారం మణుగూరు పట్టణంలోని శ్రీసత్యభాస్కర సినిమా హాల్ నందు యాత్ర-2 సినిమాను తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ మా అభిమాన రాజకీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా యాత్ర-2 సినిమా తెరకెక్కించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు ఆలేటి అశోక్‌రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, మేరెడ్డి సురేందర్‌రెడ్డి, శ్యామల అశోక్‌రెడ్డి, నర్సి రెడ్డి, కొండారెడ్డి, ఆదిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గురుబ్రహ్మరెడ్డి, మాధవరెడ్డి, తరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు పప్పుల జాన్‌కు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి8 :



మణుగూరు పట్టణంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మాల మాహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు పప్పుల జాన్‌ను ఘనగా సన్మానించి గౌతమ బుద్ధుడు జీవిత చరిత్ర పుస్తకం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నల్లగట్ల రఘు, బూర్గుల కరుణాకర్, మధు, కృష్ణ, వెంకటేశ్వర్లు, మల్లి ఖార్జున్‌రావు, పెరుమాళ్ల మోహన్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు

### తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపిఓ వెంకటేశ్వరరావు

పినపాక, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త

వేసవి సమీస్తున్న దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు పడకుండా ముందుస్తు చర్యలు చేపడుతున్నట్టుగా జానంపేట పంచాయతీ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ వీరభద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావుతో కలిసి గురువారం జానంపేట గ్రామంలో తిరిగి మంచినీటిపైపు లీకేజీ పనులు స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. తాగునీటి పైపులు లీకేజీలు కావడంతో బురద, మట్టి కలవడంతో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. సమస్యలు ఉంటే నేరుగా తనకి తెలియజేస్తే తన పరిధిలో సమస్యలు పరిష్కరిస్తామని ఎంపిఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగిని, సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ శానిటేషన్‌లో పాల్గొన్న ఎంపిడిఓ

పినపాక, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఉప్పాక గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య పనులను ఎంపిడిఓ పంచాయతీ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ రావు గురువారం పరిశీలించారు. ముందుగా గ్రామసభలలో స్థానిక గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికలను తయారు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 7 నుంచి 14 వరకు గ్రామ పంచాయతీల్లో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య పనుల నిర్వహణలో భాగంగా ప్రజా సమస్యలు గుర్తించి వాటిని సత్వరమే పరిష్కరించడానికి ప్రత్యేక అధికారులు, స్థానిక పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలతో, అధికారులతో, స్థానిక యువతతో కలిసి ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టడం జరిగింది. స్థానిక పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను విజయవంతం చేయాలి



కామేపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):
జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను విజయవంతం చేయాలని డాక్టర్ నెల్లూరి చందన, ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి కోరారు. గురువారం కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతంపై నిర్వహించిన మండల టాస్క్‌ఫోర్స్ సమావేశంలో వారు ప్రసంగించారు. ఈ నెల 12న జరుగు నులిపురుగుల నిర్మూలన దినం రోజు ఆల్బండాజోల్ 400ఎంజి మాత్రను మింగించబడుతుందని, ఆ రోజు అనారోగ్యం కానీ, వేరే కారణాల వల్ల గాని రాని పిల్లలకు 19వ తేదీన ఎంవోపియుపి రౌండ్ ఉంటుందని, ఆ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఆ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు. మండలంలో 1 సంవత్సరం నుండి 19సంవత్సరాల వరకు 7500లు పిల్లలు ఉన్నారని ప్రోగ్రాంలో 1 సంవత్సరం నుండి 19సంవత్సరాల వయస్సుగల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో పాఠశాలలో భోజనం అయిన తర్వాత అల్బెండజోల్ 400ఎంజి అనే మాత్రను నమిలి మింగేటట్టుగా అవగాహన కల్పించారు. 1-2వ సంవత్సరం పిల్లలకు అర మాత్రను చూర్ణం చేసి స్పూన్‌తో తాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, సీడీపీవో ఎన్.దయామణి, ఎంఈవో కె.వెంకటేశ్వర్లు, డీటీ శంకర్, సూపర్‌వైజర్ ఎం.పార్వతి, హెచ్ఇవో బి.దూప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షను ఆశీర్వదించిన రాంరెడ్డి గోపాల్‌రెడ్డి



కామేపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):
కామేపల్లి మండల పరిధిలోని కొత్తలింగాల ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన ఓణీల వేడుకలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డిగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోటకూరి వీరబాబు, ఉషా దంపతుల కుమార్తె దీక్షను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, ఎస్‌కె ఫత్తే అహ్మద్, గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్టా శ్రీనివాస్, చెరుకుమళ్ళ బ్రహ్మయ్య, హెచ్.బ్రహ్మం, తోటకూరి శ్రీనివాసరావు, కొనకంచి నాగేశ్వరరావు, ముక్తి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ శ్రీనివాస్‌యాదవ్‌కు ఘనంగా వీడ్కోలు

జనగామ టౌన్, ఫిబ్రవరి8 (ప్రభాతవార్త :
జనగామ ఎస్‌హెచ్ఓగా విధులు నిర్వర్తిస్తున్న సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ బదిలీపై రఘునాథపల్లి సీఐగా వెళ్లుతుండడంపట్ల స్థానిక ఎస్ఐలు సిబ్బంది గురువారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్‌యాదవ్‌ను ఎస్ఐలు సృజన్‌కుమార్, అరుణ్‌కుమార్, తిరుపతి, శ్వేత ఇతర పోలీసు సిబ్బంది గజమాలతో సన్మానించారు. అనంతరం సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ జనగామ ఎస్‌హెచ్‌వోగా విధుల్లో చేరిన రెండేళ్లలో తనకు తోడుగా నిలిచిన సహచర అధికారులు, ఉన్నతాధికారులు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, క్రైం సిబ్బందితోపాటు ఇతర సిబ్బంది సహకారాన్ని మరువలేనిదన్నారు. అదేవిధంగా జిల్లాకేంద్రంలో జరిగిన ఉత్సవాలు, సభలు, డ్యూటీలలో సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయగలిగామని, ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని అధికారులు, అన్నిశాఖల అధికారులు ఎంతో సహకరించారన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించిన పార్టీల నాయకులు, కార్యకర్తలకు ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేశారు.

## అవిశ్వాసంతో వైస్ఎంపీపీ తొలగింపు



ఇల్లందు, రూరల్, ఫిబ్రవరి, ప్రభాతవార్త8:
ఇల్లందు మండల వైఎస్ ఎంపీపీ ద్యాసం ప్రమోద్ కుమార్ పై ఎంపీటీసీలు ఇచ్చిన అవిశ్వాసం నెగ్గటంతో ఆయన వైఎస్ ఎంపీపీ హోదాను కోల్పోవాల్సి వచ్చింది. గత నెల జిల్లా కలెక్టర్‌కు ఎంపీటీసీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మాణం పై జిల్లా కలెక్టర్ ఆవిశ్వాసం పెట్టాలని సూచించగ గురువారం ఈ కార్యక్రమాన్నిప్రిసైడింగ్ అధికారి కొత్తగూడెం ఆర్డీఓ శిరిష నిర్వహించారు. మండలంలో మొత్తం 16 మంది ఎంపీటీసీలు ఉండగా 11 మంది ఎంపీటీసీలు అవిశ్వాసానికిఅనుకులంగ ఓటు వేశారు. నలుగురు ఓటింగ్‌కు దూరంగా ఉండగా ఒక్కరు వివిధ కారణాల రీత్యా అమెను గతంలోనే అనర్హులుగా గుర్తించారు. దీంతో వైఎస్ఎంపీపీ పై పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లు అయింది. ఇదిఇలా ఉండగ త్వరలోనే నూతన వైఎస్ఎంపీపీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు.

## ఉత్పత్తి లక్ష్య సాధన కోసం పాటుపడుదాం : జీఎం



ఇల్లందు, అర్బన్, ఫిబ్రవరి, ప్రభాతవార్త8:
బొగ్గు ఉత్పత్తి సమయంలో ఏలాంటటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్మికులకు, అధికారులకు ఏరియా జీఎం జాన్ ఆనంద్‌సూచించారు. గురువారం జరిగిన మల్టీ డిపార్టుమెంట్ సమావేశాలు జీఎం కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్థ బొగ్గు ఉత్పత్తి, రక్షణ, భవిష్యత్తు కార్యాచరణ, ప్రణాళికపైన చర్చించారు. ఈ కార్యమంలో అధికారులు గిరిధర్‌రావు, నర్సింహరాజు, మల్లరపు మల్లయ్య, వెంకటేశ్వర్లు, మోన్‌రావు, పూర్ణచందర్‌రావు, మల్లారెడ్డి, నజీర్‌ఆహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాపిత సమ్మెను విజయవంతం చేయండి



ఇల్లందు, రూరల్, ఫిబ్రవరి, ప్రభాతవార్త8:
దేశవ్యాపితంగ నిర్వహించనున్న సమ్మెను విజయవంతం చేయాలని ఇఫ్టూ నాయకులు కార్మికులకు పిలుపు నిచ్చారు. అందులో భాగంగ గురువారంజీసీసీ, మున్సిపల్ చైర్మన్‌లకు ఈనెల 16న చెపట్టబోవు సమ్మెకు సంబందించిన నోటీసులు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగ ఇఫ్టూ నాయకులు మాట్లాడుతూ, కార్మిక వ్యతిరేఖ విదానాలు అవలంబిస్తున్న బిజెపి పాలనకు వ్యతిరేకంగ ఈ సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. కార్మిక చట్టాలో బిజెపి ప్రభుత్వం తీసుకోని వస్తున్నమార్పులు భవిష్యత్ తరాలకు ఇబ్బందికరంగ మరనున్నట్లు దీన్ని కార్మికులు తిప్పికోట్టాల్సి అవసరం ఉందన్నారు.

## ఎడ్యుకేషన్ జీఎంకు ఫిర్యాదు

ఇల్లందు, అర్బన్, ఫిబ్రవరి, ప్రభాతవార్త8:
సింగరేణి హైస్కూల్ నందు ఉపాధ్యాయుడు విద్యార్థినిల పట్ల వ్యవహరించిన తీరుపై ఏలాంటి చర్యలు తీసుకోకుండ ట్రాన్స్ ఫర్‌తో సరిపెట్టుకోవటంపై విద్యార్థి సంఘాలు కొత్తగూడెం ఎడ్యుకేషన్ జీఎంను కలిసి



వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు మాట్లాడుతూ, సదరు ఉపాధ్యాయుడినివిధుల నుంచి తొలగించాలని, అయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో గణేష్, అభిమన్యు, ఫాహీం, మంజుల, హరీష్ తదితరులు పాల్గొన్నారు.




## పలువురికి ఆదర్శంగా నిలిచిన సర్పంచ్



గుండాల, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త :
మండలంలోని సాయనపల్లి గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్, సర్పంచ్‌గా దుగ్గి రాంమ్మూర్తి సేవలందించి పలువురికి ఆదర్శంగా నిలిచాడని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు రేపాకుల శ్రీనివాస్ అనాన్నరు. సాయనపల్లి గ్రామంలో దుగ్గి రాంమ్మూర్తిని సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో గురువారం ఘణంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచ్‌గా సర్పంచ్ అకాల మృతితో సర్పంచ్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కారం చూపుతూ తనకు పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేసారు. గ్రామ పంచాయితీ అభివృద్ధేధ్యేయంగా వివాద రహితుడిగా అందరి మన్నలను పొందాడన్నారు. అనంతరం దుగ్గి రాంమ్మూర్తి మాట్లాడుతూ ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఆళ్ళపల్లి మండల నాయకులు బొమ్మల కనకరాజు, రామకృష్ణ, రాజేశ్, శేఖర్, పార్వతి, శ్రీదేవి, గోపి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



గుండాల, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త :
ఈ నెల 11న ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 21వ జిల్లా మహాసభ నిర్వహిస్తున్న నేపధ్యంలో వాల్ పోస్టర్‌ను మండల కేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. ఆర్ఎంపి, పిఎంపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లా మహాసభల్లో ఆర్ఎంపిలు, పిఎంపిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి రాము, ఎం సత్యం, కె రాములు, మహమూద్, రమేష్, చెన్న రాంబాబు, భాస్కం పాల్గొన్నారు.

## 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



గుండాల, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త :
మండలంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు ఊకె రమణబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమపరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని బహుళ అంతస్తుల నిర్మాణాలు అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రభుత్వం గిరిజన చట్టాలపై చిన్నచూపు చూడటం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో గొగ్గెల రాజేశ్, పి వసంత్, నాగరాజు, రవిదర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి కాంగ్రెస్‌లో మొదలైన ముసలం

## పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం...?

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*

తెలంగాణ ఏర్పాటు తర్వాత ఎన్నో ఆశలతో ప్రజలు నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ విజయానికి కారకులు ఎవరో ఒకరో ఇద్దరో అనుకుంటే పప్పులోకాలేసినట్లే. అందరి సమిష్టి కృషితో, 10ఏళ్ళ నిరంకుశ పాలనపై ప్రజలు విసిగెత్తి క్రొత్త పాలనను కోరుకున్నారు. ఇందుకోసం కాంగ్రెస్ పార్టీలోఉన్న అగ్రనాయకుల కృషి ,పట్టుదల తోడై ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. కానీ మండల స్థాయిలో మాత్రం ఒకరికొకరు సఖ్యత లేకపోవడంతో ఎవరికి వారే యమునాతీరులా పెత్తనం కొనసాగుతుందని కాంగ్రెస్ అభిమానులు నొసలుకొరుక్కుంటున్నారు. దీని ప్రభావం రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పరోక్షంగా ఉంటుందని కొందరు సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఎవరికి వారే అధికార ప్రభుత్వంలో తన హవాచాటుకుంటూ చక్రం తిప్పాలని ఆరాటాలు పోరాటాలు చేపడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీలో నాయకులుగా చెలామణి అయి, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా అటువంటి వారిదే పై చేయిగా ఉంటుందనే ఆరోపణలతో కొందరు సీనియర్ కాంగ్రెస్ వాదులు కొన్ని కార్యక్రమాలకు దూరమవుదున్నారు. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఆశావాదులు ఇంకా మీనమేషాలు లెక్కపెడుతూ మంచిరోజులు ముందున్నాయిలే అంటూ సరాగాలు పలుకుతున్నారు. ఈ లోగా పుణ్యకాలం కాస్త అడుగంటి సీనియర్ల మాటే వినపడని పరిస్థితి ఎదురవుతుందని అభిమానుల్లో అలజడి మొదలైంది. గ్రామాల్లో చిన్నపాటి సమస్యలొచ్చినా, లేదా ఏదైనా పార్టీ కార్యక్రమాలు చేపట్టాలన్నా భరోసా ఇచ్చి ముందుకు సాగించే నాయకుడు ఎవరనే సందేహం కష్టపడి పార్టీకోసం శ్రమ పడిన కార్యకర్తల్లో అనుమానాలు తెలెత్తుతున్నాయి. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఎవరు భరోసా తీసుకోవాలి..? పార్టీ కార్యకర్తలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చే నాయకుడు ఎవరనే ప్రశ్నలు వర్గపోరులో బహిర్గతం కాకముందే అధిష్టాన అగ్రనాయకులు మేల్కొని ఎవరో ఒకరికి గంట కడితే వారి మార్గంలో ముందుకు సాగడానికి కొన్ని వర్గాల నాయకులు సుముఖత చూపుతున్నట్లు చర్చలు జరుగుతున్నాయి. సీనియర్లను కొరకుగానీ నిప్పులా కొందరు వ్యవహరిస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కొన్ని సందర్భాలలో వారి సూచనలు గానీ, సలహాలు గానీ పాటించకుండా దూరం పెట్టారనే ఆరోపణలతో అంతర్మథనం చెందుతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై పట్టించుకోవాల్సిన అగ్రనాయకులు త్వరగా కోలుకొని మండలానికి అధినాయకులను నిర్ణయించకపోతే చోటామోటా నాయకులతో పెద్దరికం సన్నగిల్లే అవకాశం లేకపోలేదు అని రాజకీయ అనుభవజ్ఞులు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వంలో ఇదే మాదిరిగా ఎవరి ఇష్టానుసారంగా వారు పెత్తనాలు చేయడం మూలంగానో లేదా, అగ్రజుల పేరుతో వారి ఫోటోలతో సంభంధాలు పెట్టుకున్నవారు ఆధిపత్యం చేయడం వల్లనో ప్రజా వ్యతిరేకతను తమ ఖాతాల్లోకి జమచేయాల్సి వచ్చిన సంగతిని రెండు నెలలు పూర్తికాకముందే పునరావృతం చేస్తున్నారేమో నంటూ కార్యకర్తలు కొందరు భయాందోళన చెందుతున్నారు. ఒక వర్గం ఒకరికి అండగా ఉంటే మరొక వర్గం నాయకులు వారికి వ్యతిరేకంగా సంఘ వ్యతిరేక కార్యక్రమాల్లో పరోక్షంగా ఉంటున్నారనే ఆరోపణలు తీవ్రస్థాయిలో మండలంలో చర్చలు జరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల వరకు ఎవరెవరికి ఎన్ని మనస్పర్థలున్నా ఏవిధంగా నైతే కలిసి విజయం సాధించారో, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల నాటికి ఆ వాతావరణం అధికార పార్టీలో లేనట్లు కొందరు అభిమాన కాంగ్రెస్ నాయకులు తమ మనోగతాన్ని వెలిబుచ్చుతున్నారు. అగ్రనాయకులు ఈ విషయంపై దృష్టిసారించి పెత్తందారులను ప్రకటిస్తే అందరికి ఉపశమనం కలుగుతుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. లేదంటే పార్లమెంట్ విజయాలు అంతంతమాత్రంగానే ఉంటాయనే చర్చలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

## మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మె నోటీస్

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*



ఈనెల 16వ తేదీన నిర్వహించతలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మధ్యాహ్నభోజన కార్మికులు పాఠశాలల్లో సమ్మె నోటీస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని, కేంద్రం 4 లేబర్ కోడ్‌లను, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉపాధిహామీ పథకంలో 200ల రోజుల పనిదినాలు అమలు చేసి రోజుకూలి రూ.600లు ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులకు యూనివర్శిటీ సోషల్ సెక్యూరిటి స్కీమ్‌ను ప్రవేశపెట్టాలని, నిత్యావసర ధరలను నియంత్రించాలని కోరారు.

## కాంగ్రెస్ క్యాలెండర్ ఆవిష్కరణ



*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*

డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క-నందిని దంపతుల చిత్రాలతో రూపొందించిన కాంగ్రెస్ క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి భట్టి విక్రమార్క దంపతులు చేసిన కీషి చిరస్మరణీయమని అన్నారు. నందిని విక్రమార్క సైతం అమ్మ ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి చేయూతనిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వేముల భారతి, కోఆప్షన్ సభ్యుడు పాషా, సత్యవరపు బాలగంగాధర్, ముళ్ళగిరి కృష్ణ, అన్వర్, మందపాటి వెంకన్న, జీవన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వ్యవసాయ విద్యార్థులు ఆటల పోటీలు



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*

వ్యవసాయ విద్యాలయం అంతర్ కళాశాలల క్రీడాపోటీలు అశ్వారావుపేట కళాశాలలో కొనసాగుతున్నాయి. గురువారం అథ్లెటిక్స్‌తో పాటు పలు విభాగాల్లో విద్యార్థిని, విద్యార్థులకు జరిగిన పోటీలు ఆద్యంతం ఉల్లాసంగా సాగాయి. ముఖ్యంగా అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల



పరుగు, 200ల మీటర్‌లు, 400ల మీటర్‌ల పరుగుపందెంలు, జావిలిన్ త్రో, డిస్క్‌త్రో, షార్ట్‌పుట్, హైజంప్, లాంగ్‌జంప్‌లతో పాటు వాలీబాల్, బాస్కెట్‌బాల్, షటిల్, టెన్నికాయిట్, కారమ్స్, బాల్‌బాట్మింటన్, టేబుల్ టెన్నీస్ విభాగాల్లో పోటీలు జరిగాయి. విద్యార్థిని, విద్యార్థులు అపూర్వ మైన ప్రతిభ కనబర్చారు. నారంవారిగూడెంకు చెందిన వ్యవసాయ విద్యార్థి భూక్యా బాలకృష్ణ పరుగుపందెం పోటీల్లో 5 బహుమతులు సాధించడం గమనార్హం.

## కార్మికుల వద్ద సంతకాల సేకరణ

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఈనెల 16న నిర్వహించతలపెట్టిన దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని సిఐటియు కార్మికుల నుండి సంతకాల సేకరణ నిర్వహించారు. గురువారం పట్టణంలోని రిక్షా కార్మికులు, హమాలీ కార్మికులు, బంకు కార్మికులు, కెమిలాయిడ్స్ కార్మికులను కలుసుకున్న సిఐటియు జిల్లా నాయకులు పిట్టల అర్జున్ వారికి దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సంతకాలను సేకరించారు. దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.




## ఎ యసై శ్రీనివాసరావు హఠన్మరణం

*దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :*



పోలీస్ స్టేషన్ లో ఎ యసై గా విధులు నిర్వహిస్తున్న ఎస్.శ్రీనివాసరావ ు(57) గురువారం ఉదయం 9గంటల సమయంలో గుండెపోటుతోమృతిచెందాడు. సహోద్యుగులు తెలిపిన వివరాల ప్రకారం మూడేళ్ళుగా దమ్మపేట పిఎస్ పరిదిలోనే ఎయసై విధులు నిర్వహిస్తున్నాడు. మేడారం జాతర సందర్బంగా అక్కడ విధులు పూర్తి చేసుకొని బుధవారం రాత్రి దమ్మపేట కు చేరు న్నాడు. ఉదయాన్నే స్టేషన్‌కు వచ్చి సహోద్యుగులతో మాట్లాడుతునే చాతిలో నొప్పిగా ఉందని చెప్పి నిస్సాహాయ స్థితిలోకి జారుకున్నాడు. ే గమనించిన ఉద్యోగి తన పై అధికారి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్ళాడు. వెంటనే ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా స్టేషన్ నుండి అర కిలోమీటర్ వరకు తీసుకువెళ్ళగానే పరిస్థితి విషమించినట్లు సమాచారం. ప్రైవేట్ వైద్యశాలకు తీసుకువెళ్ళగానే ,ప్రభుత్వ వైద్యశాలకు అర్జెంటుగా తీసుకువెళ్ళమనడంతో తోటి ఉద్యోగులు నిర్ఘాంతపోయారు. ప్రభుత్వ వైద్యులు గుండెపోటుతో మరణించినట్లు దృవీకరించారు. దీంతో పోలీస్ స్టేషన్‌లో విషాదచాయలు అలుముకున్నాయి. పిఎస్ చరిత్రలో మొదటిసారిగా విధి నిర్వహణలో పోలీస్ మృతి చెందడం గ్రామస్థులందరని కలిచివేసింది. కాగా మృతుడు ఖమ్మం జిల్లా మధిర వాసిగా తోటి ఉద్యోగులు తెలిపారు. మృతునికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఇద్దరికి వివాహాలు జరిగాయి. గ్రామస్థులు, ఉద్యోగులు సంతాపం తెలిపారు. ఎసై సాయికిషోర్‌రెడ్డి, ఎయసై ప్రతాపరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్స్ శ్రీనివాసరావు, రంగారావు, వెంకటేశ్వర రావు, కానిస్టేబుల్స్ రామకృష్ణారెడ్డి, రమేష్, రాజులు, నాగముత్యం, ఖలీషా, వీరా ఉన్నారు.

## గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులు



*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పంచాయతీలో పారిశుధ్య వారోత్సవాలు ఈనెల 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. దమ్మపేట గ్రామపంచాయతీలోని ప్రత్యేక అధికారి ఎంపిడివో నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం టిపిఎస్ పాఠశాల, అర్బన్ కాలనీ, చికెన్ మార్కెట్ తదితర ప్రదేశాలలో పారిశుధ్య పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ సెక్రటరీ పర్యవేక్షించారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:*

ప్రజాపంథా, ఆర్ఐ,టిసిసి కలిసి మాస్ లైన్ ప్రజా పంథా ఐక్యత మహా సభలు ఖమ్మంమార్చి 3, 4,5, తేదీలలో నిర్వహిస్తున



్నామని ఈ మహా సభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. గురువారం లింగాలపల్లి గ్రామంలో జాతీయ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. మార్చి 3వ తేదీ 3. గంటలకు వేలాది మందితో ప్రజా ప్రదర్శన, సాయంత్రం 5. గంటలకు పెవిలియన్ గ్రౌండ్ భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 4వ తేదీ డివికె భాస్కర్ నంద్ నగర్,చెర్మిస్టా శివారం ప్రాంగణంలో (భక్త రామదాస్తు కళాక్షేత్రం)లో ప్రతినిధులతో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోడెం దుర్గమ్మ, మండల కార్యదర్శి ఊకె అప్పారావు, తాడి సత్యం, తామ రాము, కాక రమేష్, తెల్లం నగేష్, చేప ముత్యాలరావు, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, కుంజా కాంతారావు, కోండ్రు లక్ష్మీ, లింగాలపల్లి మాజీ సర్పంచ్ సున్నం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వీధి లైట్లు అడిగితే ఉన్న లైట్లు తొలగించారు

## మైన్స్ అధికారులు వీధిలైట్లు ఏర్పాటు చేయండి...

కారేపల్లి,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :

రహదారి మార్గంలో వాహనాల రాకపోకలు రాత్రి సమయాల్లో ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రతినిత్యం రద్దీగా ఉండటంతో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక గ్రామస్తులు డోలమైట్ యాజమాన్యం అని అడిగితే గతంలో గల విద్యుత్ స్థంబాలకు ఏర్పాటు చేసిన లైట్లు విద్యుత్ వైర్లను డోలమైట్ యాజమాన్యం తొలగించిన వైనం ఇది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ అయిన మాదారం డోలమైట్ మైన్ ప్రధాన రహదారి మార్గం నుంచి మాదారం గ్రామంలోకి వెళ్ళేందుకు రహదారి మార్గం కలదు. అయితే గతంలో ఈ రహదారి మార్గం ద్వారా డోలమైట్ మైన్ లిమిట్స్ మేరకు విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి వీధిలైట్లు అమర్చారు. కాగా కొన్ని సంవత్సరాలుగా ఈ వీధిలైట్లు వెలగడం లేదు. వీటికి 2సంవత్సరాల క్రితం లైట్లు ఏర్పాటు చేశారు. కానీ విద్యుత్ సరఫరా మాత్రం ఇవ్వలేదు. ఇటీవల డోలమైట్ యాజమాన్యం విద్యుత్ స్తంబాలకు చేసిన విద్యుత్ వైర్లు లైట్లను తొలగించారు. వాస్తవానికి గతంలో గ్రామ పంచాయితీ పలుమార్లు వీధిలైట్ల విషయమై మైన్స్ అధికారులను సంప్రదించిన ఏలాంటి చర్యలు తీసుకోలేదు. భారీ వాహనాలు, బస్ సర్వీసులు ఈ రహదారి మార్గం ద్వారా రాకపోకలు జరుగుతూ ఉంటాయి. ఇప్పటికైనా డోలమైట్ యాజమాన్యం వీధిలైట్లును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.








## ధరఖాస్తులపై సర్వే ప్రారంభం

కారేపల్లి,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6గ్యారంటీల అమలు కోసం ఇటీవల ప్రజా పాలన గ్రామసభలలో స్వీకరించిన ధరఖాస్తుల పై సర్వే గురువారం ప్రారంభమైనట్లు సింగరేణి మండల అభివృద్ధి అధికారి ఎం చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రజా పాలన గ్యారంటీలలో ఒకటైన ఉచిత గ్యాస్ లబ్దిదారుల ఎంపికలో భాగంగా ప్రభుత్వ ఆదేశాలతో గ్రామంలోని ఇళ్లను సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. మడల వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఈ సర్వేలు నిర్వహిస్తున్నామన్నారు. సర్వే కోసం వచ్చిన అధికారులకు లబ్దిదారులు గ్యాస్ పుస్తకం, ఇటీవల కాలంలో తీసుకున్న గ్యాస్ బిల్లు చూపించావలన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు ఏసిన యాప్‌లో ఈ సర్వే చేయడం జరుగుతుందన్నారు. ప్రజాపాలన ధరఖాస్తులు ఆన్‌లైన్ చేసే ప్రక్రియలో ధరఖాస్తులు సరిగా లేని వాటిని మాత్రమే సర్వే చేయడం జరుగుతుందని, తమ ఇంటికి సర్వే చేయడానికి రాలేదని ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎటువంటి దళారులను ఆశ్రయించాల్సి న పనిలేదని, అధికారులే పారదర్శకంగా ఈ ప్రక్రియ పూర్తి చేస్తారని పేర్కొన్నారు.

## సైడ్ కాల్వలు ఏర్పాటు, పారిశుద్ధ్య, వ్యవస్థపై ఫిర్యాదులు



కారేపల్లి, ఫిబ్రవరి 8,, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో పలు ప్రధాన వీధుల్లో సైడ్ కాల్వల ఏర్పాటు పారిశుద్ధ్య వ్యవస్థపై మండల ప్రత్యేక అధికారికి స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు. కారేపల్లి గ్రామంలో ప్రధాన సమస్యలపై గురువారం సాయంకాలం సమయంలో జరిగిన గ్రామసభలో మా వీధులకు సైడ్ కాల్వలు కావాలని, సైడ్ కాల్వలు లేకపోవడంతో ఇళ్ళలో వాడుకున్న నారు నేరుగా రోడ్లపైకి వస్తుందని సింగరేణి గ్రామానికి చెందిన ప్రజలు వాపోయారు. సింగరేణి గ్రామ సభల నేపథ్యంలో పెద్దమ్మ గద్ద, మంగమ్మగద్ద,ముదిరాజ్ బజార్, గౌడ బజార్, రజక బజార్, బొడ్రాయి సెంటర్, మసీద్ సెంటర్‌లోని గ్రామస్తులు ఎంపీడీవో, సింగరేణి ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. గ్రామంలోని సైడ్ కాల్వలు లేకపోవడం, నిరంతరం ఎక్కడ నీరు అక్కడ ఆగిపోవడం, మిగతా నీరు రోడ్లపైకి రావడంతో పారిశుధ్య, వ్యవస్థ అస్తవ్యస్తంగా కనిపించింది. కాగా గౌడబజార్, గణేష్ సెంటర్ వద్ద ఆయా కాలనీలకు మంచినీరు అందించే పైపులైన్ మురుగు కాల్వలలోనే ఉంది. ఈ విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకొని వెళ్ళడంతో అక్కడే ఉన్న పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది, ప్రజలతో సమస్య పరిష్కారం కోసం చర్చించారు. సుమారు రాత్రి 8గంటల వరకు అన్ని కాలనీలు తిరిగి సంబంధిత ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈతో చరవాణిలో మాట్లాడి వీటి పైన పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలన్నారు. గ్రామస్తులందరూ సహకరిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కొప్పురావూరి స్టీల్ ప్రారంభించిన మల్లు నందిని

వైరా, ఫిబ్రవరి08,ప్రభాతవార్త:

కొప్పురావూరి స్టీల్ షాపును డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి, మల్లు నందిని ప్రారంభించారు. వైరా లో కొప్పురావూరి స్టీల్ షాపును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం షాపు యజమాని కొప్పురావూరి శబరినాథ్‌కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. అనంతరం శబరినాథ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాల ప్రాక్టికల్ సెంటర్‌ను సందర్శించిన డిఐఈవో రవిబాబు



వైరా, ఫిబ్రవరి08,ప్రభాతవార్త:

సైన్స్ ప్రాక్టికల్ పరీక్షల తనిఖీల్లో భాగంగా స్థానిక వైరాలోని క్రాంతి జూనియర్ కళాశాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా డిఐఈవో రవిబాబు సందర్శించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు విభిన్నమైన చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, స్పష్టమైన ప్రణాళిక ద్వారా ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ సబ్జెక్టుకు రూపొందించిన ప్రాక్టికల్స్ రికార్డు, అదేవిధంగా ఫిబ్రవరి19న ఎన్విరాన్మెంటల్ పరీక్షకు సంబంధించి 60 మార్కులకు థియరీ రికార్డుకు 40 మార్కులు కేటాయించారని, ఈ విషయాల మీద స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా అధ్యాపకులకు పరీక్షల నిర్వహణ మీద పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ జోజిరెడ్డి, హెచ్.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు లింగారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు



వైరా, ఫిబ్రవరి08,ప్రభాతవార్త:

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, ఎమ్మెల్యే బాలునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్, వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కలిశారు. అనంతరం ఈ నెల15న సేవాలాల్ జయంతి సందర్భంగా ఆరోజు సెలవు దినంగా ప్రకటించి సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్‌తో సేవాలాల్ జయంది ఉత్సవాలకు ఆహ్వానాన్ని అందించారు.

## నిరుపేదలకు కుట్టుమిషన్ అందజేత



వైరా, ఫిబ్రవరి08,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు ఎంతోమంది లబ్ధి పొందారని అటువంటి నిరుపేదలకు ఆర్థికంగా ఎదుగుతారని సేవ చేయాలని సదుద్దేశ్యంతో వారికి సహాయం చేయాలని ఉద్దేశనయంతో పర్పుల్ డిఎన్ఏ సొసైటీ స్థాపించడం జరిగిందని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వివిధ రకాలైన సేవా కార్యక్రమాలు చేయడానికి సంస్థ ముందుకు వస్తుందని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చే విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని, నేడు జరిగిన కార్యక్రమంలో రూ.97500లు విలువ చేసే 15 కుట్టుమిషన్లు ఆయన అందజేశారు. సొసైటీ చేసేటువంటి సేవా కార్యక్రమాలకు వైరా లయన్స్‌క్లబ్ వారి సహకారంతో రాబోయే రోజుల్లో వారితో కలిసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## గ్యాస్ సర్వే పరిశీలించిన ఎంపిడివో కరుణాకర్‌రెడ్డి



వైరా, ఫిబ్రవరి08,ప్రభాతవార్త:

వైరా మండలం తాటిపూడి, గొల్లపూడి, వల్లాపురం గ్రామాల్లో మండల అభివృద్ధి అధికారి దగ్గుల కరుణాకర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భగా గ్రామాల్లో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తులు గ్యాస్ పంపిణీ సర్వేని కరుణాకర్‌రెడినడ పరిశీలించి వారి నుంచి సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించడతో పాటు పంచాయతీ సెక్రటరీలకు పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం లేకుండా చూడాలని, ఏ గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు రాకూడదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు వేణు, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈకెవైసి ప్రక్రియ నూరు శాతం పూర్తి చేయండి

## డీటీలు, డీలర్ల సమావేశంలో అదనపు కలెక్టర్

**సత్తుపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

ఈనెలాఖరులోగా ఇకెవైసీ ప్రక్రియ వందశాతం పూర్తి చేయాలని ఖమ్మం జిల్లా అధనపు కలెక్టర్ డి. మధుసుధన్ నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం నూతన కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 శాతం ఇకెవైసి నమోదు చేసుకున్నట్లు తెలిపారు. తక్కువ నమోదైన మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఫౌర సరఫరాల డీటీలు ఆయా రేషన్ డీలర్లతో సమావేశమై ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇకెవైసి నమోదుకు రేషన్ కార్డు లబ్దిదారులు, కుటుంబ సభ్యులు ఆయా రేషన్ డీలర్ల వద్దే కాకుండా, వారు ఉన్న ప్రాంతానికి దగ్గరలో ఉన్న ఏ రేషన్ డీలర్ల వద్దయినా రేషన్ కార్డు నెంబర్‌తో ఇకెవైసి పూర్తి చేసుకోవచ్చని అన్నారు. ఇకెవైసి 100 శాతం పూర్తి చేసే బాధ్యత డీటీలు తీసుకొని ఈనెలఖారులోగా పూర్తి చేయాలన్నారు. గడువుని పెంచే అవకాశాలు లేవన్నారు. ఇకెవైసి ప్రక్రియను ప్రజందరూ సధ్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమీక్షలో జిల్లా ఫౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ శ్రీలత, సివిల్ సప్లయ్ డీటీలు సురేంధర్,విజయ్‌బాబు, నిస్సారన, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి :దండు

**సత్తుపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

వ్యవసాయ కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోరుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న దేశ వ్యాప్త గ్రామీణ బంధ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. గురువారం ఉపాధి కూలీల సమావేశం రామలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో దండు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలు, కార్మికులు, వ వ్యవసాయకూలీలు, సామాన్యుల బ్రతుకులు దుర్భరంగా మారాయన్నారు.వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన 3 నల్ల చట్టాలను నాలుగు గోడులుగా విభజించి దాన్ని వ్యతిరేకిస్తూ నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, రేషన్ షాపుల ద్వారా 10 రకాల నిత్యవసర సరుకులు సబ్సిడీ పై ఇవ్వాలని, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికుల వేతనం రూ. 26 వేలు చేయాలని, ఉపాధి కూలీలకు రూ. 800 కూలీ ఇవ్వాలని, 200 ల రోజుల పనులు కల్పించాలని తదితర సమస్యల పరిష్కారానికై ఈనెల 16న దేశ వ్యాప్త గ్రామీణ బంధ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బంధ్‌లో కార్మికులు, ఉపాధి కూలీలు, పేద ప్రజలు,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని బంధ్‌ను జయప్రదం చేయాలని దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రామలక్ష్మీ, రైతు సంఘం నాయకులు రావి నారాయణ రావు, యువజన సమైక్య నాయకులు హమీదు, బ్రహ్మ కుమారి, పుష్ప రాములు, వెంకేశ్వరరావు, ప్రసాద్, సత్యనారాయణ, వెంకట రమణ, రాణి, నాగరత్నం, సరసమా సావిత్రి,వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## మామిడి పండ్ల వ్యాపారి ఇస్మాయిల్ హఠాన్మరణం - రంగం బంజర్‌లో విషాదం

**తల్లాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రంగం గ్రామానికి చెందిన మామిడి కాయల వ్యాపారి షేక్ ఇస్మాయిల్ (52) గురువారం ఉదయం మృతిచెందారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా పేరున్న ఇస్మాయిల్ మరణంతో గ్రామంలో విషాదం అలుముకుంది. ఎంతో మంది మామిడి వ్యాపారులకు ఆదర్శంగా నిలిచిన ఇస్మాయిల్ హఠాన్మరణంతో అటు మామిడి వ్యాపారులతో పాటు ఇటు గ్రామస్థులు ఒక్కసారే దిగ్ర్భాంతికి గురయ్యారు. మామిడి సీజన్‌లో మామిడికాయలను గిడ్డంగిల ద్వారా కొనుగోలు చేసి, హైద్రాబాద్, నాగ్‌పూర్, ముంబాయి, ఢిల్లీ తదితర నగరాలకు సరఫరా చేసేవారు. దీంతో నిరుద్యోగులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించేవారు. ఇస్మాయిల్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

**పలువురు సంతాపం...**

ఇస్మాయిల్ మరణ వార్త తెలియగానే సర్పంచ్ షేక్ సాజిదా, షేక్ ఖాసీం బాబు, మాజీ సర్పంచ్ కొమ్మూరి గోవర్ధన్‌రావు, ఎంపిటిసి మోహన్, పగడాల లచ్చిరెడ్డి, ఎంపిటిసి మోహన్, మాజీ సర్పంచ్ మాలోత్ లింగయ్య, నూతనకల్ కార్యదర్శి షేక్ ఇజాజ్, పంచాయితీ కార్యదర్శి కె. నాగేశ్వరరావు తదితరులు ఇస్మాయిల్ పార్ధీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## యువత దేశసేవలో భాగస్వాములు కావాలి

**నర్సంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో యువత దేశసేవలో భాగస్వాములు కావాలని దేశసేవ దైవసేవతో సమానమని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ యువతకు పిలుపునిచ్చారు.గురువారం నర్సంపేట పట్టణంలో ఎదలపల్లి గ్రామానికి చెందిన చలమల్ల రాజారెడ్డి ఆర్మీలో 21 సంవత్సరాలుగా దేశసేవకై విధులు నిర్వహించి ఎన్‌బి సాబ్‌గా పదవీ విరమణ పొందిన అనంతరం గురువారం నర్సంపేట పట్టణంలో రిటైర్డ్ ఆర్మీ రాజారెడ్డికి నర్సంపేట పట్టణ యువత ఘనంగా స్వాగతం పలికిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సుభాస్ చంద్రబోస్ విగ్రహం వద్ద శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ నేటి యువత దేశ రక్షణకు సేవలు అందించడంతో పోటీపడాలని దేశస్ఫూర్తిని విస్మరించి తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాలే యువతకు ధ్యేయం కాకూడదని,ఆర్మీలో సేవలు అందిస్తున్న మన జవాన్లకు సెల్యూట్ వారి స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలని దేశ రక్షణలో వారి సేవలకు విలువ కట్టలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దండెం రతన్ కుమార్, నాంపల్లి వెంకన్న, ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్, బాలు కోమండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రెజ్లింగ్ పోటీల్లో కస్తూర్భా పాఠశాల విద్యార్థినికి గోల్డ్‌మెడల్

**దుగ్గొండి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



మండలంలోని మల్లంపల్లి కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల కే.మీనాక్షి రెజ్లింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ లెవల్ అండర్ 15, రెజ్లింగ్ పోటీలు 7, 8వ తేదిల్లో హన్మకొండ జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో మీనాక్షి 39 కేజీల విభాగంలో పాల్గొని ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్ సాధించారన్నారు. జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైందన్నారు. హన్మకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ ప్రశంస పత్రం అందుకున్నారు. కాగా కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థిని ప్రమీళ అండర్ 15 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఆమె మాట్లాడుతూ ఆటలతో మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందిస్తుందన్నారు. ఆటలు భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. వరంగల్ జిల్లా జీసిడివో ఫ్లోరేన్స్, రెజ్లింగ్ కోచ్ యాదగిరి సుధాకర్, పీఈటీ లావణ్య, ఉపాధ్యాయులు రమ, సుభాషిణి, స్రవంతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేటలోని రైతు వేదిక వద్ద బుదవారం అబ్బదాసి అశోక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రం అవలంభిస్తున్న తీరును విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడి రైతులకు, కార్మికులకు చేసిందేమిలేదన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనల ఊసేలేదన్నారు. కేవలం కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. జీఎస్టీ పేరుతో ప్రజలపై భారం మోపుతున్నారన్నారు.




## శ్రీ విజయసాయి రాజమందిరంలో అన్నదానం



**పెనుబల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వియం. బంజర్‌లోగల శ్రీ విజయసాయి రాజమందిరంలో గురువారంను పురస్కరించుకుని శ్రీ సాయినాధునికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఎస్పీ రవీంద్రనాథ్, అడ్వకేట్ అనురాధ దంపతులు, హైద్రాబాద్‌కు చెందిన రిటైర్డ్ డిఎస్పీ రవీంద్రనాథ్, రిటైర్డ్ ఆర్డిఓ అనురాధ దంపతులు, అపోలో హాస్పటల్స్ డాక్టర్ స్వర్ణ దీపక్, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ రాజకుమారి, వియం. బంజర్‌కు చెందిన జెన్నారెడ్డి విజయ ఆర్ధిక సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## మండల వ్యాప్తంగా 2659 మంది పట్టభద్రులు ఆన్‌లైన్

**తల్లాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ నుండి తల్లాడ మండల వ్యాప్తంగా 2659 మంది పట్టభద్రులు ఆన్‌లైన్ చేసుకున్నారని తల్లాడ తహశీల్దార్ రవికుమార్ వెల్లడించారు. గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో కంటే ఈ ఏడాది పట్టభద్రులు పెరిగారని తెలిపారు. 2020 సంవత్సరం కంటే ముందు అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఆన్‌లైన్ చేసుకున్న వారి వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు పంపించినట్లు తహశీల్దార్ తెలిపారు.

## సిపిఎం సానుభూతిపరురాలు కంబాల పుల్లమ్మ మృతి

**తల్లాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



మండల పరిధిలోని బాలపేట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సానుభూతిపరురాలు కంబాల పుల్లమ్మ (80) గురువారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, పులి వెంకట నర్సయ్య తదితరులు కంబాల పుల్లమ్మ పార్ధీవదేహాన్ని సందర్శించి, పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం ఏన్కూరు మండల కమిటి సభ్యులు గుండ్ల వెంకటేశ్వరరావు, సూదా హనుమంతరావు, తుమ్మలపల్లి వెంకటయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు, కోసూరి వెంకటేశ్వరరావు, దొడ్డా చిన్న శ్రీనివాసరావు, బాలపేట సర్పంచ్ కోసూరి వెంకట నరసారావు, పడాల రత్తయ్య, చిట్టెం నరసింహారావు, దుగ్గినేని సత్యనారాయణ పాల్గొన్నారు.

## 11న ఐదు ప్రవేశ పరీక్ష

**కల్లూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ఈ నెల 11వ తేదీ ఆదివారం ఐదో తరగతిలో ప్రవేశానికి గురుకుల కళాశాలలో ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఈ పరీక్ష జరుగుతుందని ఉదయం 9 గంటలకెల్లా ఆవరణలోకి హాజరు కావాలని 11 గంటల నుండి గం. 1.00 వరకు ఈ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ గురుకుల కళాశాల కేంద్రంలో బాల బాలికలు 384 మంది విద్యార్ధులు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు వెబ్‌సైట్ నుండి హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకుని హాజరు కావాలని కోరారు. హాజరగు విద్యార్దులు సమయపాలన పాటించాలని, ఎలక్ట్రానిక్ పరికకరాలు తీసుకుని రావద్దని సూచించారు.

# అర్ధరాత్రి పోలీసుల హైడ్రామా - పోలీసు స్టేషన్‌ను ముట్టడించిన బిఆర్ఎస్ శ్రేణులు

-పోలీసుల అదుపులో బిఆర్ఎస్ నేత ఇంటూరి శేఖర్-అర్ధరాత్రి నాలుగు గంటల పాటు బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన

-ఇంటూరి శేఖర్ పై పలు సెక్షన్లతో కేసులు నమోదు-కాంగ్రెస్ నేతలకు అధికారం శాశ్వతం కాదు-ఎమ్మెల్సీ తాతా మధు హెచ్చరిక

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** పోలీసుల అత్యుత్సాహంతో చేసిన హైడ్రామా బిఆర్ఎస్ శ్రేణులకు తీవ్ర ఆగ్రహం కల్గించింది. ఫలితంగా నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌ను బుధవారం అర్ధరాత్రి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముట్టడించారు. తమ పార్టీ నాయకుడు ఇంటూరి శేఖర్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారంటూ బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలతో చేసిన నినాదాలు పోలీసు




స్టేషన్ పరిసరాలు దద్దరిల్లి పోయాయి. ఒక దశలో బిఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహంతో పోలీసు స్టేషన్‌లోకి చొచ్చుకు పోయారు. బుధవారం అర్ధరాత్రి 12.30 నుంచి గురువారం తెల్లవారు జామున 4-30 గంటల వరకు అంటే దాదాపు నాలుగు గంటల పాటు బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన కొనసాగించారు. ఇందుకు సంభందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోని జీళ్ళచెరువు గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంకు చెందిన దేవుని మాన్యంలో అక్రమ మట్టి త్రవ్వకాలలో బిఆర్ఎస్ నాయకుడు, డిసిసిబి డైరక్టర్ ఇంటూరి శేఖర్ కీలక పాత్ర పోషించారనే అభియోగంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జీళ్ళచెరువు గ్రామం నుంచి ఇంటూరి శేఖర్‌ను అదులోకి తీసుకున్న పోలీసులు అక్కడి నుంచి ఖమ్మం నగరంలోని పాత సిపిఆఫీసుకు తరలించి, మళ్ళీ అక్కడి



నుంచి నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారని బిఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నారు. పోలీసులు అత్యుత్సాహంతో అర్ధరాత్రి బిఆర్ఎస్ నేత ఇంటూరి శేఖర్‌ను నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో నిర్భందించారనే సమాచారంతో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఖమ్మం రూరల్



మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణులతో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌కు తరలివచ్చి ఆందోళన కొనసాగించారు. అక్రమంగా ఇంటూరి శేఖర్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ నేత ఇంటూరి శేఖర్‌తో పాటు మరొక ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెల్సింది. బిఆర్ఎస్ నేత ఇంటూరి శేఖర్‌ను ఎందుకు అరెస్టు చేసారంటూ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పోలీసులతో వాగ్వాదంకు దిగారు. చివరికి ఇంటూరి శేఖర్ పై పోలీసులు పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణలో స్థానిక విలేకరులతో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుడు, డిసిసిబి డైరక్టర్ ఇంటూరి శేఖర్‌ను



పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డికి మద్దతుగా పని చేసిన బిఆర్ఎస్ నాయకుల పై పోలీసులు అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారం శాశ్వతం అనే భ్రమలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారని, అధికారులకు ఇష్టం లేకపోయినా అరెస్టులు చేయిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. బెదిరిస్తూ మాదిరిగా అర్ధరాత్రి అరెస్టులు చేస్తున్నారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. అధికార కాంగ్రెస్ పార్టీకి నాయకులకు అడుగులకు మడుగులొత్తే అధికారులు భవిష్యత్‌లో ఇబ్బంది పడతారని ఆయన చెప్పారు. ముందుగా నోటీసులు ఇవ్వకుండా ఇంటూరి శేఖర్‌ను అరెస్టు చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. అధికారం శాశ్వతం అనుకునే కాంగ్రెస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ది చెబుతారని ఆయన హెచ్చరించారు.




## నరేంద్రమోడి పిఎం కావడం ఖాయం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** మరొక పర్యాయం కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ వెల్లడించారు. బిజెపి పార్టీ గావ్ ఛలో, బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా గురువారం అనాసాగరం గ్రామం నందు 266వ బూత్‌కు సంభందించిన బిజెపి పార్టీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి చావా కిరణ్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ది పనులను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. గడప గడపకు బిజెపి శ్రేణులు వెళ్ళి పార్టీ కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన చెప్పారు. విశ్వకర్మ యోజన, కిసాన్ సమ్మాన్‌నిధి, సుకన్య యోజన, అటల్‌జీ ఫెన్షన్ యోజన, ముద్ర యోజన, అయోధ్య రామ మందిరం నిర్మాణం తదితర అంశాలను ఆయన గ్రామస్తులకు వివరించి చెప్పారు. ఈ సందర్భంగా వయోవృద్దుడు తాటికొండ పిచ్చయ్య దంపతులకు శాలువా కప్పి ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు, బూత్ కమిటి అధ్యక్షుడు షేక్.నాగుల్‌మీరా, నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్, నూరేపల్లి జ్ఞానరత్నం, బిజెపి గిరిజనమోర్చా మండల నాయకుడు దేవులనాయక్, బిజెపి యువమోర్చా మండల కమిటి అధ్యక్షుడు తోగాటి నాగాచారి, అనాసాగరం గ్రామ బిజెపి నాయకులు గొనుగుంట్ల అనిల్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేత



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** అమ్మగూడెం గ్రామంకు చెందిన దివ్యాంగుల నాయకుడు పసుపులేటి రామారావు ఇటీవల మృతి చెందారు. ఈ మృతిని పురస్కరించుకుని గురువారంమృతుడు రామారావు కుటుంబ సభ్యులకు రూ.10వేలు నగదును టిడిజేఏసి సంఘం నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పివి చలమయ్య ఆర్ధిక సహాయంగా అందచేసారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిజేఏసి సంఘం మండల ఉపాధ్యక్షుడు బాజీ రామకృష్ణ, కార్యదర్శి రామారావు, నాయకులు భాస్కరరావు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కుమ్మరి లక్ష్మయ్య, శంకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు, భయాన్ని తగ్గించేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రమేష్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ పోటీలపోస్టర్‌లను ఆపాఠశాల హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయ బృందం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్, నాయకులు చెరుకుపల్లి రాజు, ఎస్.కే.మౌలానా, హరీష్, గణేష్ , సలీం తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం వాటర్ ట్యాంక్ ఎక్కిన బాధితులు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** తమకు న్యాయం చెయ్యాలంటూ గువ్వలగూడెం గ్రామంకు చెందిన మల్లెల పార్వతి, మండదపు చంద్రకళ, ముప్పాళ్ళ ఉపేందర్ గురువారం గ్రామం లోని వాటర్ ట్యాంక్ ఎక్కి డిమాండ్ చేస్తూ ఆందోళన చేసారు. తమకు న్యాయం జరిగేటంత వరకు వాటర్ ట్యాంక్ దిగేదే లేదని తెల్పి చెప్పారు. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గువ్వలగూడెం గ్రామంకు చెందిన వేముల రంగయ్య అలియాస్ పాలడుగు రంగయ్య పెట్టిన గోల్డ్‌స్కీంతో ఆకర్షితులైన అదే గ్రామంకు చెందిన కొంతమంది మహిళలు, పురుషుల నుంచి గత ఏడాదిగా ప్రతి నెల డబ్బులు వసూళ్ళు చేసినట్లు వారు తెలిపారు. ప్రతి నెల డబ్బులు చెల్లించినందుకు గాను ప్రతిఫలంగా బంగారాన్ని ఇవ్వనున్నట్లు చెప్పారు. బంగారం పై ఉన్న మోజుతో గోల్డ్‌స్కీం లో నెలనెల డబ్బులు చెల్లించినట్లు బాధితులు చెప్పారు. డబ్బులు చెల్లించి ఏడాది కావస్తున్నా బంగారం ఇవ్వకపోవడంతో బాధితులు మల్లెల పార్వతి, మండదపు చంద్రకళ, ముప్పాళ్ళ ఉపేందర్ గోల్డ్‌స్కీం రంగయ్యను గట్టిగా నిలదీసారు. ఖమ్మం లోని గోల్డ్ స్కీం యజమాని ఐపి పెట్టారని, తానేమి చేయలేనంటూ రంగయ్య చేతులు ఎత్తేసాడని వారు చెప్పారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన సదరు గోల్డ్‌స్కీం బాధితులు గ్రామంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి న్యాయం కోసం ఆందోళన చేసారు. తమకు న్యాయం జరిగేంత వరకు వాటర్ ట్యాంక్ దిగమని వారు భీష్మించుకున్నారు. ఈ విషయం తెల్సిన వెంటనే నేలకొండపల్లి ఎస్సై బి.సతీష్ ఘటనా స్థలంకు చేరుకుని బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో బాధితులు మల్లెల పార్వతి, మండదపు చంద్రకళ, ముప్పాళ్ళ ఉపేందర్ వాటర్ ట్యాంక్ దిగటంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టియు అనుభంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డికి ఐఎఫ్‌టియు అనుభంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి బృందం వినతిప త్రం అందచేసారు. రామదాసు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్ల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఇఎస్ఐ, గ్రాడ్యుటీ అమలు చేయాలని చెప్పారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.కే.రహమతుల్లా, పొట్ల పింజర బాబు, వీరబాబు, రేగళ్ళ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తరామదాస మందిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**



భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాస ధ్యాన మందిరంను గురువారం మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. భక్తరామదాస ధ్యాన మందిరం విశిష్టతను, చరిత్రను వారు అడిగి తెలుసుకున్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను భక్తరామదాస విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యుడు పెండ్యాల వాసుదేవరావులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు భక్తరామదాసు మెమెంటోను భక్తరామదాస ధ్యాన మందిరం

# యాస్పిరేషనల్ బ్లాక్‌లో మంజూరైన పనులను సత్వరమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 8 – ప్రభాతవార్త:**
యాస్పిరేషనల్ బ్లాక్‌లో మంజూరైన పనులను సత్వరమే చేపట్టేలా చర్యలు చేపట్టే విధంగా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులకు ఆదేశించారు. గురువారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో విద్య, వైద్య, గిరిజన సంక్షేమ, ఇంజనీరింగ్, పశు సంవర్ధక శాఖ, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. మిషన్ భగీరథ మంచినీటి సరఫరా కానీ గ్రామాఓల్ల బోర్‌వెల్స్ ఏర్పాటు ద్వారా మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు. సోలార్ విద్యుత్ ద్వారా మంచినీటి సరఫరా చేసేందు చర్యలు చేపట్టాలన్నారు. చేపట్టిన పనులు నిరంతరాయంగా జరగాలని పనుల్లో జాపనయం చేయొద్దని ఆమె సూచించారు. జిల్లాలో 165 ప్రాంతాల్లో గ్రంథాలయాలు ఏర్పాటుకు అనుమతులు జారీ చేసినట్లు చెప్పారు. అలాగే 274 పశువులకు చికిత్స చేసే ట్రైవిస్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. 29 ప్రాతమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు 240 పనులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ పనులకు మొత్తం రూ.2.35 కోట్లు ఖర్చు కానుందని అన్నారు. అలాగే 20 నూతన అంగన్‌వాడీ భవనాలు నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. నూతనంగా చేపట్టనున్న పనలకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఆ పనులకు సంబంధించి సమగ్ర అంచనా ప్రతిపాదనలు అందజేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీపీవో శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో శిరీష, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, మహిళా సంక్షేమ అధికారి విజేత, ఏపీవో జనరల్ డేవిడ్ రాజు, గిరిజన ఇంజనీరింగ్ అధికారి తానాజీ, పశుసంవర్ధక శాఖ డీడీ డాక్టర్ పురంధర్, డీఈవో వెంకటేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ః**
స్దానిక వెంకటేశ్వరనగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ఖమ్మం నగరపాలక సంస్ధ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డయాగ్నోస్టిక్ హబ్‌కి రోగుల నుండి పరీక్షల నిమిత్తం సేకరిస్తున్న రోజువారి శ్యాంపిల్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్సిడి రిజిస్ట్రర్ పరిశీలించి, ఎంత మందికి ఏఏ రకాల మందులు ఇస్తున్నది...? అడిగి తెలుసుకున్నారు. ఈడిడి వివరాలు కేంద్రంలో ప్రదర్శించాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. కుక్క, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వ్యాదులపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా॥ రాములునాయక్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దంతెవాడ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు

**-జేగురుగొండ ఏరియా కమిటీ సభ్యుడు మృతి**

**-ఇతనిపై రూ.8లక్షల రివార్డు**

**చర్ల, ప్రభాతవార్త :**
ఛత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ జిల్లా గొండుపల్లి పర్లగట్ట బాదేపల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన భద్రత బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు నేత చంద్రన్న అలియాస్ సత్యం మృతిచెందాడు. ఇతనిపై రూ.8లక్షల రివార్డు ఉంది. 2013లో మాడ్ డివిజన్ డివిసి (డివిసిఎం) సభ్యుడిగా పనిచేశాడు. ప్రస్తుతం సౌత్ బస్తర్ డివిజన్‌లోని జేగురుగొండ ఏరియా కమిటీ మెంబర్‌గా పనిచేస్తున్నాడని దంతెవాడ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ఎదురుకాల్పులు జరిగిన ప్రాంతంలో బస్తర్ ఫైటర్స్ డీఆర్‌జీ సీఆర్‌పీఎఫ్ 231 (వైపీ) బృందం ఆ ప్రాంతంలో మావోయిస్టులే లక్ష్యంగా విస్తృతకూంబింగ్ చేపట్టినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.

# ప్రజా పాలన దరఖాస్తుల సర్వే ప్రకియను క్షేత్రస్థాయిలో తనికీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ః**
ప్రజాపాలన మహాలక్ష్మీ పథకం ధరఖాస్తుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ క్షేత్రస్దాయిలో గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చింతకాని మండలం వందనం, రఘునాధపాలెం మండలం వివిపాలెం గ్రామాలలో సర్వే ప్రక్రియేను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం సర్వే ప్రక్రియలో చేర్చిన అంశాలను పారదర్శకంగా పాటించాలని, మహాలక్ష్మీ పథకం కింద రూ. 500లకు అందించి గ్యాస్ సిలిండర్ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ధరఖాస్తుల్లో గ్యాస్ ఏజన్సీ పేరు, వినియోగదారుని నెంబరు పొందుపర్చని చోట వివరాలు వివరాలు సేకరించాలన్నారు. కుటుంబం యూనిట్‌గా ధరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి అట్టి విషం నమోదు చేయాలన్నారు. లబ్దిదారుల పరిశీలనలో ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని ఎంపీడీవో శ్రీనివాసరావు, రఘునాథపాలెం ఎంపీడీవో రామకృష్ణ, సర్వే నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలి : కలెక్టర్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 8 – ప్రభాతవార్త:**
ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం డ్రైడే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. డ్రైడేలో భాగంగా గ్రామ పంచాయతీలలోని డంపింగ్ యార్డులను సందర్శించి సేగ్రిగేషన్ షెడ్స్‌లో సేగ్రి గేషన్ జరిగే విధానాన్ని, కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించాలని చెప్పారు. సేగ్రిగేషన్ షెడ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. వైకుంఠ ధామాలు సేగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనాలు, ఇతర కమ్యూనిటీ ప్రాంతాలను పరిశీలించి కలుపు మొక్కలను, పిచ్చి పొదలు తొలగింపునకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ పనులకు ఉపాధి హామీ పథకం కూలీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పనులను వినియోగించుకోవాలని చెప్పారు. నర్సరీలను గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు విధిగా తనిఖీ చేసి మొక్కల సంరక్షణ చర్యలు, మొక్కలు పెంచేందు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాచలం పట్టణం, వార్డులలో సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులలోనే గ్రామపంచాయతీ సిబ్బంది వేసే విధంగా సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం భద్రాచలంలోని గోదావరి కరకట్ట, ఐటీడీఏ వెనుక గల మానుభూతుల చెరువు దగ్గర కొత్తగా నిర్మాణం చేపడుతున్న తడి చెత్త, పొడి చెత్త వేరే చేసే శుద్ధి కర్మాగారాన్ని ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రపంచంలోనే పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి, ఇతర రాష్ట్రాల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందిపై ఉన్నందున, ఎప్పటికప్పుడు చెత్తని సేకరించి ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రత్యేకించి కేటాయించిన డంపింగ్ యార్డ్‌లోనే వేసే విధంగా చూడాలని, అలాగే తడి చెత్త, పొడి చెత్తను వేరుగా చేసి సేంద్రియ ఎరువు తాయరు చేయడానికి ప్రత్యేకంగా నిర్మాణం చేపడుతున్న శుద్ధి కర్మాగారాన్ని త్వరగా పూర్తి అయ్యే విధంగా సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం వార్డులలో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది, సంబంధిత ఈవో, జూనియర్ పంచాయతీ సెక్రటరీ, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున భద్రాచలం పట్టణంలోని, వార్డులలోని డ్రైనేజీలలోని పూడికను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, జూనియర్ పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్ పాల్గొన్నారు.